



www.aksharamtelugudaily.com

సుప్రభ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 14 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 268 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ప్రజా భవన్



2లో..

# భూ వివాదాల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ

## సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం అవసరమైన మార్గదర్శకాలను ప్రతిపాదించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ధరణి పనితీరు, భూ సంబంధిత అంశాలపై సీఎం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజ నర్సింహా, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గతంలో వేసిన కోనేరు రంగారావు కమిటీ మాదిరిగానే కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. భూసంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా కమిటీ ప్రతిపాదనలను సూచించాలన్నారు. ఈ కమిటీలో మంత్రులతోపాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, రైతు ప్రతినిధులు, భూ సంబంధిత చట్టాల్లో నిష్ణాతులు సభ్యులుగా ఉండాలన్నారు. ధరణి ప్రారంభం నుంచి ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలపై సవివర నివేదిక అందజేయాలని సీఎస్‌ను ఆదేశించారు.

# లోక్‌సభలో భద్రతా వైఫల్యం.

## టియర్ గ్యాస్ ప్రయోగించిన ఆగంతకులు



**న్యూఢిల్లీ డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

లోక్‌సభలో భద్రతా వైఫల్యం బయటపడింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఇద్దరు ఆగంతకులు సభలోకి ప్రవేశించారు. విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకిన ఆగంతకులు సభలో టియర్ గ్యాస్ ప్రయోగించారు. వారి షూ నుంచి పసుపు రంగు గ్యాస్ వెలువడింది. జీరో అవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది.

ఈ ఘటనలో ఒక్కసారిగా భయాందోళనకు గురైన ఎంపీలు సభనుంచి

మిగతా 2లో..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి

# సీఎం రేవంత్ ఫోన్

**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేశారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు సహృద్భావ వాతావరణంలో కొనసాగేందుకు త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని కిషన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అంతకు ముందు సచివాలయంలో ధరణిపై తెలంగాణ ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి సమీక్షించారు. ధరణి లోటు పాట్లపై వారం పది రోజుల్లో నివేదిక ఇవ్వాలని సీసీఎల్ కమిషనర్ నవీన్ మిట్టల్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలు నివేదికలో పొందుపరచాలి. ధరణి యాప్ భద్రతపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి లావాదేవీలపై వస్తున్న విమర్శలకు డాటా రూపంలో వివరణ ఇవ్వాలని అధికారులకు సీఎం ఆదేశాలు ఇచ్చారు. ధరణిపై సీఎం సమీక్ష ముగిసింది. నెలకోసారి మండల రెవిన్యూ కార్యాలయాల్లో సదస్సులు నిర్వహించాలని, ఎన్నికల్లో ధరణి వ్యవస్థ రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. రెవిన్యూ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగాల భర్తీపై సీఎం చర్చించారు.



## నేడు సచివాలయంలో బాధ్యతలు స్వీకరించనున్న మంత్రులు



**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

గురువారం తెలంగాణ సచివాలయంలో మంత్రులు తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించనున్నారు. మంత్రి శ్రీధర్‌బాబు గురువారం ఉదయం 7.30 గంటలకు సచివాలయంలో తమ ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు. మంత్రి దామోదర రాజ నరసింహ గురువారం ఉదయం 9 గంటలకు సచివాలయంలో తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించనున్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం ఉదయం 9 గంటలకు సచివాలయంలో తమ ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు. తెలంగాణ సచివాలయంలో గురువారం ఉదయం 8:21 గంటలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తమ ఛాంబర్లలో బాధ్యతలు స్వీకరించనున్నారు. మంత్రి సీతక్క గురువారం ఉదయం 8.30 నుంచి 9 గంటల మధ్యలో తమ ఛాంబర్లలో బాధ్యతలు చేపట్టనున్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు



# కాంగ్రెస్ తీరుపై కెటిఆర్ గరం గరం

## .రుణ మాఫీ, రైతు బంధు 15వేలు ఎక్కడంటూ నిలదీత

**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిందని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడూ పద్దులపై చర్చ జరగలేదన్నారు. శాసనసభ ఆవరణలో

మిగతా 2లో..



# ప్రయాణికులకు గుడ్‌న్యూస్..

## సికింద్రాబాద్ - పటాన్‌చెరు మార్గంలో ఏసీ బస్సులు

**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

హైదరాబాద్ ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ శుభవార్త వినిపించింది. సికింద్రాబాద్ - పటాన్‌చెరు మార్గంలో ఎలక్ట్రిక్ మెట్రో ఏసీ బస్సులను నడుపుతున్నట్లు ప్రకటించింది. ఈ ఏసీ బస్సులు డిసెంబర్ 15వ తేదీ నుంచి ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని తెలిపింది.సికింద్రాబాద్ –%పటాన్‌చెరు మార్గంలో ప్రతి 24 నిమిషాలకో ఏసీ బస్సు అందుబాటులో ఉంటుందని, ప్రయాణికులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. 219 నంబర్‌తో నడిచే ఈ బస్సులు ప్యారడైస్, బోయిన్‌పల్లి, బాలానగర్, కూకట్‌పల్లి మీదుగా పటాన్‌చెరు వరకు రాకపోకలు కొనసాగిస్తాయి. సికింద్రాబాద్ నుంచి తొలి బస్సు ఉదయం 6:10 గంటలకు, చివరి బస్సు రాత్రి 8:28 గంటలకు పటాన్‌చెరుకు బయల్దేరనుంది. పటాన్‌చెరు నుంచి తొలి బస్సు ఉదయం 7:45 గంటలకు, చివరి బస్సు రాత్రి 10:03 గంటలకు సికింద్రాబాద్‌కు బయల్దేరనుంది. ఈ మార్గంలో ప్రయాణించే వారు ఈ బస్సులను వినియోగించుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు.




# రాష్ట్రంలో చలి పంజా

## మరో మూడురోజులు ఇదే పరిస్థితి.. హెచ్చరించిన ఐడీఎం



# సింగరేణిలో 'సమరం'

**27న కోల్‌బెల్ట్‌లో ఎన్నికలు**
**ఆరేళ్ల తర్వాత 'గుర్తింపు' పోరు**
**పోటీ పడుతున్న 13 కార్మిక సంఘాలు**
**11 ఏరియాల్లో 39,832 మంది కార్మికులు**
**హామీలతో ఆకట్టుకునేందుకు నేతల ప్రయత్నాలు**

భూపాలపల్లి, డిసెంబరు 13
సింగ రేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందడి హోరెత్తు తోంది. ఆయా సంఘాల నేతలు ప్రచారంలో నిమగ్న మయ్యారు. బొగ్గు బావుల్లో విస్తృతంగా పర్యటి స్తూ కార్మికుల ఓట్లను అభ్యర్థిస్తున్నారు. తమకు ఒక్క అవకాశం ఇవ్వాలంటూ జాతీయ కార్మిక సంఘాలు ప్రచారం చేస్తుండగా, మరో అవకాశం ఇస్తే కార్మికు లకు అండగా ఉంటామని టీబీజీకేఎస్ కోరుతోంది. ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన ప్రధా న సంఘాల నేతలు తమదైన హామీలతో కార్మికులను ఆకట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈనెల 27న సింగరేణి ఎన్నికలు జరగనుండా అన్ని ప్రధాన పార్టీ లకు ఇవి సవాల్‌గా మారాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో కోల్‌బెల్ట్ ఏరియాలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్ చేసింది. 12 స్థానాల్లో 11 చోట్లా ఆ పార్టీయే గెలిచింది. దీంతో కోల్‌బెల్ట్‌లో గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ విజ యం కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా మారింది. ఇప్పటికే వరుసగా 2012, 2017లో రెండుసార్లు గెలిచిన బీఆర్ ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ హ్యాట్రిక్ సాధించి రికార్డు సృష్టించాలని ప్రయత్నిస్తోంది. ఐఎన్‌టీయూసీ, టీబీజీ కేఎస్, ఏఐటీయూసీ, బీఎంఎస్, హెచ్‌ఎంఎస్‌తోపాటు 13 సంఘాలు సింగరేణి ఎన్నికల బరిలో ఉన్నాయి.

కసరత్తు ఇలా...

బీఆర్ఎస్ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ 2017 అక్టోబరు 5న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించింది. రెండేళ్ల కాలపరిమితితో కేంద్ర కార్మిక శాఖ టీబీజీకేఎస్ గుర్తింపునిచ్చింది. కాలపరిమితి ముగిసినా ఎన్నికల నిర్వహించకపోవటంతో ఏఐటీయూసీ కోర్టును ఆశ్ర యించింది. ఈ క్రమంలో ఎట్టకేలకు హైకోర్టు ఆదేశా లతో ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర కార్మిక శాఖ అక్టోబరు 27న నోటిఫికేషన్ విడుదల చేసింది. అక్టోబ రు 15 వరకు నామినేషన్లు కూడా స్వీకరించారు. అయితే.. ఈలోగా అసెంబ్లీ ఎన్నికలు రావటంతో సింగరేణి ఎన్నికలు నిర్వహించటం సాధ్యం కాదని ఆ సంస్థ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. దీంతో అసెంబ్లీ ఎన్నికల అనంతరం డిసెంబరు 27న ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ నేపథ్యంలో డిసెంబరు 4న హైదరాబాద్‌లోని డిప్యూటీ లెబర్ అధికారి కార్యాలయంలో అన్ని కార్మిక సంఘాల నేతలతో డీఎల్‌వో శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. డిసెంబరు 27 ఎన్నికలు నిర్వహించేందుకు తీర్మానించారు. ఇప్పటికే నామినేషన్ల ఘట్టం ముగియటంతో ఆయా కార్మిక సంఘాలకు గుర్తులు కూడా కేటాయించారు.

మొత్తం 11 ఏరియాల్లో 39,832 మంది కార్మికులు ఉన్నట్టు సింగరేణి యాజమాన్యం జాబితా అందించింది. దీన్ని అనుసరించి 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 27వ తేదీ ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు రాత్రి 7 గంటల నుంచి ఓట్లను లెక్కించనున్నారు. బ్యాలెట్ పద్ధతినే ఎన్నికలు జరగనున్నాయి. రాత్రి 11.30 గంటల వరకు ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

వినూత్న హామీలతో ముమ్మర ప్రచారం

సింగరేణి గుర్తింపు ఎన్నికలు 1998 నుంచి 2017 వరకు ఆరు పర్యాయాలు జరిగాయి. 1998, 2001, 2007లో సీపీఐ అనుబంధ ఏఐయూటీసీ, 2012, 2017లో బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ విజ యం సాధించాయి. 2003లో మాత్రమే కాంగ్రెస్ అనుబంధ ఐఎన్‌టీయూసీ గెలి చింది. 2017 ఎన్నికల్లో పోటీ చేయకుం డా ఏఐటీయూసీకి ఐఎన్‌టీయూసీ మద్దతు ఇచ్చింది. అయితే.. ఆ ఎన్నికల్లో ఏఐటీయూసీ భూపాలపల్లి, మందమర్రి ఏరియాలో మాత్రమే ప్రాతినిధ్య సం ఘంగా గెలిచింది. మిగతా తొమ్మిది చోట్లా టీబీజీకేఎస్ విజయం సాధించి సింగరేణి గుర్తిం పు సంఘంగా నిలిచింది. దీంతో ఈసారి ఒంటరిగానే బరిలో దిగి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ఐఎన్‌టీయూసీ ఉంది. దీనికి తోడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో కార్మికులను తమవైపు తిప్పుకునేందుకు ఐఎన్‌టీయూసీ వ్యూహాలకు పదను పెడుతోంది. అందులో భాగంగా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చినట్టుగానే సింగరేణి ఎన్నికల్లోనూ ఐఎన్‌టీయూసీ కార్మికులకు ఆరు గ్యారెంటీలను ఇస్తూ ప్రచారం చేస్తోంది. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలిసి పనిచేసిన సీపీఐ సింగరేణి ఎన్నికల్లో ఒంటరి పోరుకే మొగ్గు చూపు తోంది. సీఐటీయూసీ, బీఎంఎస్, హెచ్‌ఎంఎస్ తదితర సంఘాలు కూడా బరిలో నిలుస్తున్నాయి. అన్ని సంఘాలు హామీలను ఇస్తున్నాయి. తాము గెలిస్తే ఆదాయ పన్ను మాఫీకి కృషి చేస్తామని అన్ని సంఘాలూ చెబుతూ కార్మికుల ఓట్లు పొందేందుకు ప్రయత్నిస్తున్నాయి. అలాగే నూతనంగా భూగర్భ గనులను ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తా మని హామీలు కూడా ఇస్తున్నాయి. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటీకరణను అడ్డుకుంటామని, కార్మికు లందరికీ సొంతింటి పథకం కింద 250 గజాల స్థలం తోపాటు రూ.20లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని అంటున్నాయి. కార్మికులు చెల్లించే ఆదాయ పన్నును సింగరేణి యాజమాన్యంతో కట్టిస్తామని, ఏరియా అస్పత్రులను



ఆధునీకరించి సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రులుగా మారుస్తామని, మహిళా కార్మికులకు మౌలి క సౌకర్యాలు కలిస్తామని, వారికి సర్ఫేస్ ఉద్యోగం ఇప్పిస్తామని, కేడర్ స్కీంలు అమలు చేస్తామని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి బకాయి ఉన్న రూ.29వేల కోట్లు వసూలు చేస్తామని, మారు పేర్ల సమస్య పరిష్క రిస్తామని.. ఇలా అనేక హామీలతో కార్మిక సంఘాల నేతలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

పార్టీలకు పెను సవాల్

సింగరేణిలో ఈ నెల 27న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో 13 కార్మిక సంఘాలు తలపడుతున్నాయి. ఇప్పటికే నామినేషన్లు కూడా దాఖలయ్యాయి. ప్రధాన పార్టీలకు అనుబంధంగా అనేక కార్మిక సంఘాలు ఉన్నాయి. సింగరేణి ఎన్నికల్లో గెలుపోటములను అన్ని పార్టీలూ చాలెంజ్‌గా తీసుకుంటున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. 2017లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ పోటీ చేయకుండా ఏఐటీయూసీకి మద్దతు ఇవ్వడంతో టీబీజీకేఎస్, ఏఐటీయూసీ సంఘాల మధ్య ద్విముఖ పోటీ జరిగింది. ఈసారి సింగరేణి ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఏర్పడనుంది. టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీల మ?ధ్య ప్రధాన పోటీ ఉండే అవకాశం ఉంది. బీఎంఎస్, హెచ్‌ఎంఎస్, సీఐటీయూసీ లాంటి జాతీయ సంఘాలు కొన్ని ఏరియాల్లో పోటీ ఇచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా 11 ఏరియాల్లో మాత్రం టీబీజీకేఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ మధ్యే పోటీ కనిపిస్తోంది. ఇప్పటికే టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్మిక సంఘం నేతలతో హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించి, గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని నేతలకు దిశ నిర్దేశం చేశారు. అలాగే ఏఐటీయూసీ నేత వాసిరెడ్డి సీతరామయ్య నేతృత్వంలో కార్మిక నేతలు సమావేశమయ్యారు. గుర్తింపు సాధించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఐఎన్‌టీయూసీ ఆరు గ్యారెంటీల కార్డును విడుదల చేసి సింగరేణి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కొత్త ప్రభుత్వంలో కోల్‌బెల్ట్ ఏరియాలోని మంథని నుంచి గెలిచిన శ్రీధర్‌బాబు ఒక్కరే మంత్రిగా ఉన్నారు. అలాగే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సైతం సింగరేణి కార్మికులను ప్రభావితం చేయకలిగే అవకాశం ఉంది. దీంతో మంత్రులు, కోల్‌బెల్ట్ ఏరియా ఎమ్మెల్యేలు ఈసారి ఐఎన్‌టీయూసీ కోల్‌బెల్ట్‌లో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## మొలకలొచ్చిన వరి పైరు

### వారం రోజులుగా నీటిలోనే పంట

తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి సర్పా, వరహా నదుల్లో వరద పోటెత్తడంతో నదులకు ఇరువైపులా వున్న పలు గ్రామాల్లో వరి పంటకు తీవ్రంగా దెబ్బతిన్నది. కోత కోసి కుప్ప వేయని పొలాల్లో వరి పనలు నీటిలో కొట్టుకుపోయాయి. కోతకు సిద్ధంగా ఉన్న పొలాల్లో వరిపైరు పూర్తిగా నీట మునిగింది. సుమారు వెయ్యి ఎకరా ల్లో వరి పంట దెబ్బతినగా, ఇందులో 530 ఎకరాల్లో పూర్తిగా పాడైపోయింది. వరి దుబ్బులు కుళ్లిపోయి, కంకులు మొలకెత్తాయి. ముఖ్యంగా నదుల పక్కన వున్న చౌడువాడ, కైలాసపట్నం, కోటవురట్ల, రాజుపేట గ్రామాల్లో వరిపొలాల్లో ఇప్పటికీ నీరు తగ్గలేదు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, కోతకు వచ్చిన పంట తుఫాన్ పాలైందని అన్నదాతలు వాపోతు న్నారు నీటిలో కుళ్లిపోయి, మొలకెత్తిన కంకులను చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రభుత్వం స్పందించి పంటల బీమా పథకం కింద పూర్తి పరిహారం వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

నాలుగు ఎకరాల్లో పంట పోయింది
ఎకరాల్లో వరి సాగు చేపట్టాను. ఎకరాకు రూ.25 వేల వరకు పెట్టుబడి అయ్యింది. పంట ఆశాజనకంగా పండింది. కోత పనులకు సిద్ధం అవుతుండగా తుఫాన్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈదురు గాలులు వీయడంతోపాటు భారీ వర్షాలు కురవడంతో పైరు మొత్తం నేలవాలి నీటిలో మునిగిపోయింది. వారం రోజులు పాటు నీటిలో వుండడంతో వరి దుబ్బులు కుళ్లిపోయి, ధాన్యం కంకులు మొలకెత్తాయి. గడ్డి, ధాన్యం ఎందుకూ పనికిరాకుండా పోయాయి. లక్ష రూపాయల పెట్టుబడి తుఫాన్ పాలైంది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి.



## ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణుదేవ్ సాయి ప్రమాణస్వీకారం.. మోదీ హాజరు



రాయపూర్: కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత విష్ణు దేవ్ సాయి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర 4వ ముఖ్యమంత్రిగా బుధవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రులుగా అరుణ్ సావో, విజయ్ శర్మ ప్రమాణస్వీకారం చేసారు. రాయపూర్‌లోని సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘెల్ తదితర నేతలు పాల్గొన్నారు.

బీజేపీ ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించింది. పార్టీ అధిష్ఠానం కేంద్ర పరిశీలకులను సీఎల్‌పీ సమావేశాలకు పంపి ఏకగ్రీవంగా సీఎంలను ఎంపిక చేసింది. విశ్లేషకుల అంచనాలకు అందకుండా మూడు రాష్ట్రాలకు కొత్త ముఖ్యమంత్రులను పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. కాగా, బుధవారం ఉదయం మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ సైతం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కూడా ప్రధానమంత్రి హాజరయ్యారు. ఆయనతో పాటు హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్ పవార్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ తీరుపై కెటిఆర్

## గరం గరం

మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ నిర్వహించారు.అధికారంలోకి వచ్చిన రెండు రోజులలో 2 లక్షల రుణ మాఫీ, రైతుబంధు రూ 15వేలు వంటి అమలు చేస్తామని ఇచ్చిన హామీలు ఎమయ్యాయని ప్రశ్నించారు.. ముందు చూపు లేకుండా అలవిగాని హామీలు ఇచ్చి మా ప్రభుత్వాన్ని తప్పు పట్టడం ఏమిటని నిలదీశారు.. అప్పులు కుప్పంగా మార్చామని అంటున్న కాంగ్రెస్ నేతలు ప్రతి ఏటా తాము పద్దులపై విడుదల చేసిన శ్వేతపత్రాలు చూడలేదని అంటూ ఫైర్ అయ్యారు.. ఇదే సమయంలో తమ ఆర్థిక వ్యవస్థ, లెక్కలపై ప్రతి ఏటా కాగ్ తన నివేదిక ఇస్తున్నదని అన్నారు .. వాస్తవాలు గమనించకుండా తమపై నిందలు వేస్తే దానికి గట్టిగానే సమాధానం చెపుతామన్నారు.. "మేం ఏటా పద్దులపై శ్వేతపత్రం విడుదల చేశాం. ప్రతి ఏడాది కాగ్ నివేదికలు ఇస్తోంది.. ఆడిట్ లెక్కలు తీస్తున్నారు. అలాంటప్పుడు లెక్కలు వేసుకుని హామీలు ఇస్తారా? హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా? రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి మాకు అప్పగించారని ఇక కాంగ్రెస్ నేతలు చెప్తారు. కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంది అసలు ఆట" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## లోక్‌సభలో భద్రతా వైఫల్యం.

బయటకు పరుగులు తీశారు. అనూహ్య పరిణామంతో సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు. రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నీలం, అమోల్ షిండేగా గుర్తించారు. కాగా, పార్లమెంట్ భవనంపై ఉగ్రదాడి జరిగి నేటికి 22 ఏళ్లు పూర్తైంది. ఈ నేపథ్యంలో సభలోకి ఆగంతకులు ప్రవేశించడం ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతోంది.
కాగా, ఇటీవలే ఖలిస్థాన్ ఉగ్రవాది, నిషేధిత సిక్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జే) సంస్థ అధినేత గురుపత్వంత్ సింగ్ పన్నూన్ బెదిరింపులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈనెల 13లోగా పార్లమెంట్‌పై దాడి చేస్తామంటూ ఈనెల 6వ తారీఖున హెచ్చరించాడు ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని కూడా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశాడు. 'ఢిల్లీ బనేగా ఖలిస్థాన్' (ఢిల్లీ ఖలిస్థాన్‌గా మారబోతోంది) అనే శీర్షికతో వీడియో రిలీజ్ చేశాడు. ఈనెల 13వ తేదీ లేదా అంతకంటే ముందే భారత పార్లమెంట్‌పై దాడి చేస్తామని బెదిరించాడు. 2001 పార్లమెంట్ దాడి దోషి అఫ్జల్ గురు పోస్టర్‌ను కూడా అందులో ప్రదర్శించాడు. ఈ వీడియోలో తనని చంపేందుకు భారత ఏజెన్సీలు చేసిన కుట్ర విఫలమైందని అన్నారు. కాగా, డిసెంబర్ 13వ తేదీకి పార్లమెంట్ భవనంపై ఉగ్రవాదులు దాడి జరిపి 22 ఏళ్లు నిండనుంది. 2001 డిసెంబ్ 13వ తేదీకి ఢిల్లీలోని పార్లమెంట్ భవనంపై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే.

పన్నూన్ హెచ్చరికల నేపథ్యంలో తాజా పరిణామం చోటు చేసుకోవడం ఉగ్రకుట్రలో భాగమని అధికారులు భావిస్తున్నారు. అనూహ్య పరిణామంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పార్లమెంట్ ఆవరణలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఇంకా ఎవరైనా ఆగంతకులు పార్లమెంట్ ఆవరణలో నక్కి ఉన్నారామో అన్న అనుమానంతో అక్కడ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర శాసనసభ సమావేశాలు రేపటి నుంచి తిరిగి ప్రారంభం కానున్నాయి. సమావేశాలు ఎన్ని రోజులు జరపాలనే అంశాన్ని రేపటి బీఏసీ భేటీలో నిర్ణయిస్తారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం ఈనెల 15న ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు.

16వ తేదీన శాసనసభలో, మండలిలో విడివిడిగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని పెట్టి చర్చిస్తారు. 17వ తేదీన సైతం సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. కాగా, ఈనెల 10వ తేదీన కొత్తగా ఏర్పాటైన సర్కార్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రొటెం స్పీకర్?ను ఎన్నుకుని ఆయనతో సహా 101 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. పలు కారణాలతో మరో 18 మంది ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఆరోజు వాయిదా పడిన సమావేశాలు తిరిగి రేపు ప్రారంభం కానున్నాయి. ఇక గురువారం రోజున శాసనసభ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఈ క్రమంలో ఇవాళ నామినేషన్లు స్వీకరించనున్నారు. శాసనసభాపతిగా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌ను ఎన్నుకోవాలని ఇప్పటికే కాంగ్రెస్ తీర్మానించింది. ఆయన ఒక్కరే నామినేషన్ వేస్తే ఏకగ్రీవం కానుండగా ఇంకేవరైనా వేస్తే ఎన్నిక నిర్వహించాల్సి వస్తుంది. గడ్డం ప్రసాద్ కు బిఆర్ఎస్ కు మద్దతు ప్రకటించింది.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ప్రజా భవన్

హైదరాబాద్ : తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ప్రభుత్వం ప్రజా భవన్‌ను కేటాయించింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి భట్టి విక్రమార్క బేగంపేట్‌లోని ప్రజా భవన్‌లో అధికారికంగా ఉండనున్నారు.అయితే ప్రగతి భవన్‌ను ఈ ప్రభుత్వం ప్రజా భవన్‌గా మార్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రజా భవన్‌లోనే ప్రతి మంగళ, శుక్రవారాల్లో ప్రజా దర్బార్ నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రజా దర్బార్ నిర్వహించిన ప్రభుత్వం.. సామాన్యుల నుంచి వినతులు స్వీకరించి, పరిష్కరించే ప్రయత్నం చేస్తోంది.

## రాష్ట్రంలో చలి పంజా

**హైదరాబాద్, డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)**

తెలంగాణలో చలి రోజు రోజుకు పెరుగుతూ వస్తున్నది. బుధవారం మరింత పెరిగింది. మరో వైపు రాబోయే రెండు మూడు రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆ తర్వాత తగ్గుతుందని పేర్కొంది. మళ్లీ నెలాఖరున పెరుగుతుందని, చలికి తోడు చలిగాలులు వీస్తాయని అంచనా వేసింది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోతాయని.. సాధారణం కంటే డిగ్రీ కంటే తక్కువగా నమోదయ్యే ఛాన్స్ ఉందని తెలిపింది. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 12-13 డిగ్రీల మధ్య నమోదవుతాయని తెలిపింది.రాజేంద్రనగర్‌లో12.5, మెదక్‌లో 12.8 డిగ్రీల అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు 28-31 డిగ్రీలుగా నమోదవుతుండగా.. రాత్రి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. రాజేంద్రనగర్‌లో 12.5 డిగ్రీల సెల్సియస్, మెదక్ 12.8, పటాన్‌చెరులో 13.2, ఆదిలాబాద్‌లో 13.7, హకీంపేటలో 14.5, హనుమకొండలో 15, దుండిగల్‌లో 15.7, రామగుండంలో 14.6, నిజామాబాద్‌లో 16.1, హైదరాబాద్‌లో 16.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపింది. ఖమ్మంలో 17, మహబూబ్‌నగర్‌లో 18.5, భద్రాచలంలో 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డయినట్లు వివరించింది.

## ఎన్టిపిసి సీజీఎం కేదార్ రంజన్ పాండు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిఐటియు నాయకులు.



**జ్యోతి నగర్ డిసెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి రామగుండం చీఫ్ జనరల్ మేనేజర్ కేదార్ రంజాన్ పాండు జన్మదినం సందర్భంగా సిఐటియు అనుబంధ ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బుధవారం శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎన్. బిక్షపతి, కార్యనిర్వాక అధ్యక్షులు ఈ భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఈ రాజేశ్వర్, ఉపాధ్యక్షులు ఆర్ సాంబయ్య, రాసపల్లి సంపత్, కార్యదర్శులు సిహెచ్ శంకర్, ఆర్ కుమార్, కోశాధికారి జి బిక్షపతి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

అభినందనలతో,

## బీసీ కార్పొరేషన్ ను బలోపేతం చేయాలి

### మార్క అనిల్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.



**కరీంనగర్/సైదాపూర్,డిసెంబర్13(అక్షరం న్యూస్):**

బీసీ కార్పొరేషన్ ను తెలంగాణ లో బలోపేతం చేయాలనిమార్క అనిల్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీ కులాల ఆర్థిక ప్రగతికి ఆయా సామాజిక వర్గాల్లో ఉన్న జనాభా ప్రతిపాదికన పూర్తి సబ్సిడీతో కూడిన రుణాలను ఇప్పించి, బీసీ కార్పొరేషన్ ను పటిష్టం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.బీసీలలో ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా,కూలీలుగా మారుతున్న యువతకు స్వయం ఉపాధి కల్పించే విధంగా బీసీ కార్పొరేషన్ నిధులను పూర్తి సబ్సిడీతో వారు ఎంచుకున్న ఉపాధి మార్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించి బీసీల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం నూతన విధివిధానాలను రూపొందించే విధంగా బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- 2వ రోజు కొనసాగిన తపాలా జిడియస్ ఉద్యోగుల నిరవధిక సమ్మె..**



**జఫర్‌గఢ్, డిసెంబర్13, అక్షరం న్యూస్:**

జనగామ జిల్లా జఫర్‌గఢ్ సబ్ పోస్ట్ ఆఫీస్ లోని జిడియస్ ఉద్యోగులు 2వ రోజు నిరవధిక సమ్మెను కొనసాగించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమ్మెలో భాగంగా జిడియస్ ఉద్యోగులకు సివిల్ సర్వంట్ హోదా కల్పించాలని సీనియర్ ఇంక్రిమెంట్లను మంజూరు చేయాలని అన్నారు.అదేవిధంగా గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5.లక్షలకు పెంచాలని,కుటుంబ సభ్యుల తో సహా వైద్య సదుపాయం కల్పించాలని,ఇన్సెంటివ్ పద్ధతి రద్దు చేయాలని, టార్గెట్ రూపంలో వేదింపులు ఆపివేయాలని కమలేష్ చంద్ర కమిటీ సిపార్స్ చేసిన బంచింగ్ అమలు చేయాలని కోరారు.జిడియస్ సెలవులో ఉన్నపుడు సబ్టి ట్యూట్నీ అను మతించాలని అనేక రకాల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ సమ్మెలో తపాలా ఉద్యోగులు అంకూస్, వీరూ సాయి, రోహిత్,బాలు,నితిన్, సురేష్,పవన్,లక్ష్మణ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు కొరకు దరఖాస్తు చేసుకోవాలి





**నల్గొండ /అడవిదేవులపల్లి/ డిసెంబర్ 13/ అక్షరం టౌన్ న్యూస్ :**

అడవిదేవులపల్లి మండలం లోని కొత్తనందికొండ గ్రామంలో బుధవారం నాడు వేరుశనగ మరియు అపరాల పంటలను ఏఈఓ రావుల నరేష్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నీటి లభ్యత లేనందున ఆరుతడి పంటలైన పెసర, మినుము, అలసంద వంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు, అలాగే కొత్తగా పట్టా పాస్ బుక్ పొందినటువంటి రైతులు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మహేష్ నాయక్ రైతులు స్వామి, దేశ్యా నాయక్, భూరో, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## దామెర ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు.



**హనుమకొండ/ పరకాల/ డిసెంబర్ 13, అక్షరం న్యూస్.**

పరకాల సబ్ డివిజన్ పరిధిలోని దామెర పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ భాద్యతలు స్వీకరించిన కొంక అశోక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ కమిటి అధ్యక్షులు డాక్టర్.మడికొండ శ్రీను, పరకాల మునిసిపల్ కౌన్సిలర్లు శనిగరపు రజినీ నవీన్, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధికార ప్రతినిధి ఎండీ. మక్సుద్ అలీ, నాయకులు బోజ్జం సాయి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ని కలిసిన శాసనసభ్యులు మురళీ నాయక్.



**మహబూబాబాద్, బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 13.**

జిల్లా కలెక్టర్ కె.శశాంక ను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ కె.శశాంక ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ కు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## పోలి పాడ్యమి రోజున సందీప్ రెడ్డి ప్రత్యేక పూజలు..

**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి. కౌన్సిలర్ నూకల సుగుణ**





**సూర్యాపేట/నేరేడుచర్ల/డిసెంబర్ 13(అక్షరం న్యూస్):-**

కార్తీక మాసం చివరి రోజైనా పులి పాడ్యమి రోజున స్థానిక శివాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ పదో వార్డు కౌన్సిలర్ నూకల సుగుణ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాచ కొండ రామకోటేశ్వరరావు దంపతులు పట్టణ అధ్యక్షులను మరియు కౌన్సిలర్లు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఆలయ పూజారి శివయ్య శాస్త్రి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి తీర్థప్రసాదాలు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందిస్తుందని, అలాగే హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నందుకు పట్టణ మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఉత్తం మంత్రి కావడం నియోజకవర్గం అడుగులు బాటలు వేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## భూమి బడి -నూతన ఒరవడి- పొలం బాట పట్టిన పినాకిల్ విద్యార్థులు...



**సూర్యాపేట/నేరేడుచర్ల/డిసెంబర్ 13(అక్షరం న్యూస్):-**

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాల 7 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బుధవారం క్షేత్ర స్థాయి పర్యటన చేశారు.భూమిని సర్వేయర్లు రేఖాగణితం, త్రికోణమితి వాటిని ఆధారంగా తీసుకుని సర్వే చేస్తారు విద్యార్థులందరూ కూడా భూమి కొలతలు తరగతి గది పాఠ్యాంశాలను క్షేత్ర స్థాయి అనుభవం ద్వారా నేర్చుకోవడానికి ప్రయత్నం చేశారు.దూరాలు, కోణాలు, ఎత్తులు మొదలగు వాటిని తెలుసుకున్నారు.విద్యార్థులలో పఠనాసక్తితో పాటు స్వీయ అనుభవ జ్ఞానాన్ని పెంపొందించడానికి ఈ పర్యటనలు కృషి చేస్తాయి.ఈ సందర్భంగా పినాకిల్ విద్యా సంస్థ చైర్మన్ మదార్ మాట్లాడుతూ... క్షేత్ర స్థాయి పర్యటన మంచి అనుభూతి తద్వారా క్షేత్ర స్థాయి లో ఉత్పన్నమయ్యే భూమి సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చు అని అన్నారు.గణితం జీవితంలో ఒక భాగం అని, పినాకిల్ భూమి బడి -నూతన ఒరవడి అనే నినాదంతో క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళాము అని, దీని ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ క్షేత్ర పర్యటనలు అవసరమన్నారు. జ్ఞానం పెంపొందడం అంటే కేవలం తరగతి గదిలో బోధించడం,వినడం మాత్రమే కాదు అని, అనుభవ పూర్వక అధ్యయనం అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులను ఆయన అభినందించారు.



## ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్ ను ఉపయోగించుకోవాలి

### పురపాలక సంఘం చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి




**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 13.**

ప్రజలు పబ్లిక్ టాయిలెట్స్ ను ఉపయోగించుకోవాలని పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా నిర్వహిస్తున్న మరుగుదొడ్ల పరిశుభ్రత %ఝఎజూఖఅస్త్రఅ% కార్యక్రమంలో భాగంగా బుధవారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వివేకానంద సెంటర్ లోని పబ్లిక్ టాయిలెట్స్ వద్ద ముగ్గులు వేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు వేరే ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకోవాలని పట్టణాన్ని బహిరంగ మాలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చుట కొరకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, భారాస పార్టీ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, 13వ వార్డు కౌన్సిలర్ దండెబోయిన వెంకన్న, మెప్మా %ణవీజ% విజయ, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, %జుజు% క్రాంతి, మెప్మా ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు



**మద్నూర్ /డిసెంబర్ 13(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ప్రాంగణంలో పత్తి కొనుగులు బిట్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు పూజలు నిర్వహించి బిట్ ను ప్రారంభించడం జరిగింది. మద్నూర్ మార్కెట్ లో సిసిఐ ద్వారా పత్తి కొనుగులు కేంద్రం ప్రారంభించారు. ఒక క్వింటల్ పత్తి ధర 7,124 రూపాయలతో రైతులు పత్తిని అమ్ముకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి ను బయట దళారులకు అమ్ముకోకుండా నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీస్కోవచ్చి పత్తిని అమ్ముకొని లాభర్జనలు పొందాలని కోరారు. అక్కడ ఉన్నటువంటి పత్తి రైతులు, పత్తి వ్యాప్రస్థులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ ఉద్యోగస్థులు నూతన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావుకు శాలువా, పూల మాల వేసి అభినందించి ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తో పాటు జుక్కల్ నియోజక వర్గం వ్యవసాయ రైతులకు పూర్తి మద్దతు అందించి తన వంతు సహాకారాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే కాంత రావు రైతులకు తెలిపారు. పత్తి కొనుగోలు కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంగమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, మాజీ ఎంపీటీసి గడ్డం లక్ష్మణ్, చౌలవార్ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ ధరస్వార్ సాయిలు, సాయి పటేల్, విట్టల్ గురూజీ, కొడ్చిరా సర్పంచ్ సంతోష్ పటేల్, జావీద్ పటేల్, అబ్బు సుల్తాన్ పేట్, తైదల్వార్ చిన్న సెట్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతన్నలు పాల్గొన్నారు.

## ఫేక్ కార్డులతో మోసపోవద్దు

**- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం**

**- మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/ డిసెంబర్ -13 (అక్షరం న్యూస్):**

జిల్లా మహిళా సోదరీ ఫేక్ కార్డులపై వచ్చే రూమర్లను నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కాముని వనిత-నలినీకాంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ఫ్రీగా అందుతున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలు చేసే రూమర్స్ నమ్మవద్దని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ప్రభుత్వం ఆధార్ కార్డు చూపించవలసి ఉంటుందన్నారు. దీంట్లో ఐదు రోజుల వరకు ఉచితంగా అని ఉండడం వలన ప్రతి ఒక్క మహిళ గుర్తింపు కార్డులను చూయించి ప్రయాణం సాగించాలన్నారు. బస్సు గుర్తింపు కార్డులను కొందరు ఫేక్ కార్డులుగా సృష్టిస్తున్నారని, ప్రభుత్వం చేసే పథకాలను చూసి ఓర్వలేక బిజెపి, బిఆర్ఎస్ నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలకు అందరికీ అర్థమయ్యే విధంగా ప్రతి మండల అధ్యక్షురాలు అవగాహన కల్పించాలని, ఫేక్ కార్డుల పట్ల అలర్ట్ గా ఉండాలని తెలిపారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కల్లూరి చందన

**రాజన్న సిరిసిల్ల/ టౌన్/ డిసెంబర్ -13(అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి గా కల్లూరి చందనను నియమిస్తూ సిరిసిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నీవు ఒక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత మాజీ కౌన్సిలర్ మడుపు శ్రీదేవి,టౌన్ అధ్యక్షులు వేల్పుల స్వరూప ప్రొసీడింగ్ ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కల్లూరి చందన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## భీమదేవరపల్లి లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 13 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల దరఖాస్తు చేసుకున్న కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. బుధవారం భీమదేవరపల్లి 9, గట్లనర్సింగపూర్ 13, కొప్పూర్ 8, కొత్తకొండ 13, కొత్తపల్లి 9, మల్లారం 15, మాణిక్యాపూర్ 11, ములుకనూరు 36, ముస్తఫాపూర్ 5, ముత్తారం 3, రత్నగిరి 4, వంగర 10 గ్రామాల్లో మొత్తం136 మంది లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. రూ.కోటి 36 లక్షల 15 వేల విలువగల చెక్కులను సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయంలో అందించినట్లు తహసిల్దార్ ఏ. వెంకట భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి వంగ రవి, వైస్ ఎంపీపీ మాదుగుల ఎజ్రా, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్ల పంపిణీ

### అందించిన రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 13(అక్షరం న్యూస్):**




ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. బుధవారం నాడు భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామ పంచాయతీ ఆవరణలో సిబ్బందికి దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల కోసం త్వరలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవి, ఎంపీటీసీలు అప్పని పద్మ, రమేష్, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, చంద్ర శేఖర్ గుప్తా, ఊసకోయిల ప్రకాష్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, మాదుగుల గోపి, ఈవో పూర్ణచందర్, గుడికందుల రాజు, ప్రమోద్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో ఉన్నతంగా రాణించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి కే.రాము



**జఫర్ గడ్, డిసెంబర్13, అక్షరంన్యూస్ :**
ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దాతలు అందించే సహకారాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని జనగామ జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పుగల్ పాఠశాలలో ఎస్ఎంసీ సభ్యులు చిల్లర భగవంత్ అందించిన ఇడ్లీ పాత్రను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దాతల సహకారం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం అవుతుందని,ఉపాధ్యాయులు ప్రజల భాగస్వామ్యం కొరకు ప్రయత్నం చేయాలని అన్నారు.ఉప్పుగల్ పాఠశాల అభివృద్ధి ప్రధాన నడుస్తోందని, అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.కిషన్ కుమార్,యస్. వెంకటపతి, కె. వెంకటేశ్వర్లు, టి. వెంకటేశ్వర్ రెడ్డి, పి. మనోహర స్వామి, సభ్యులు భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసిన ఎంఈఓ నరసింహులు

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోజోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు రెండో విడత బుక్కులు పంపిణీ మొదలుపెట్టిన ఎంఈఓ నరసింహులు. అనంతరం ఎంఈఓ నరసింహులు మాట్లాడుతూ రెండో విడత పాఠ్యపుస్తకాలను ప్రతి విద్యార్థికి చేరే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకొని డ్రాపాటు ఉన్న విద్యార్థులను డ్రాప్ అవుట్ ఉన్న విద్యార్థులను డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు వచ్చే విధంగా పునర్ చర్యలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రతి ఒక్క విద్యార్థి అభ్యసించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. రానున్న త్రైమాసికంలో పరీక్షలు వచ్చే సమయము కాబట్టి కచ్చితంగా విద్యార్థులను వారి మేదస్తుపై శ్రద్ధ తీసుకొని తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ఇంటి పని కేటాయించి మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.



## డిగ్రీ జూనియర్ కళాశాల మహిళ వసతి గృహాలు ఏర్పాటు చేయాలని తీర్మానం





**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోజోగులంబ గద్వాల్ జిల్లా అయిజ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీడివో సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో పలు విషయాలను తీర్మానించారు. అందులో కొన్ని అయిజ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని అయిజ మండల పరిధిలో డిగ్రీ కళాశాల మహిళ జూనియర్ కళాశాల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టాలని పలువురు సర్పంచులు విన్నవించారు దీని పరిగణలోకి తీసుకున్న అధ్యక్షులు అనుకున్నట్టుగానే ఉన్నతాధికారుల దగ్గరికి తీసుకెళ్లి త్వరలోనే అన్ని రకాల పనులను మొదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాంత రావుకు సన్మానం చేసిన అంగన్వాడీ టీచర్లు



**మద్నూర్ /డిసెంబర్ 13(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మార్కెట్ కమిటీకి వచ్చిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావుకు జుక్కల్ సెక్టర్ టి. యన్.జిఓ. అధ్యక్షులు చంపా బాయి, కళ్యాతి, కె. విజయ, యమున బాయి, రంజానా, సునంద, ఎమ్మెల్యే కు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేశారు. అంగన్వాడీ టీచర్లకు ఎమ్మెల్యే ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. అంగన్వాడీ వాడి కేంద్రాలు బలోపేతం కొరకు టీచర్లు ప్రత్యక దృష్టి వహించి చిన్న పిల్లలకు బేసిక్ విద్యను అందించాలని కోరారు. అంగన్వాడీ కేంద్రలే చిన్న పిల్లలకు పాఠశాల అలవాటు ఏర్పడుతుందని తెలిపారు. బాలింతలు గర్భని స్త్రీలకు అంగన్వాడీ ద్వారా మంచి సేవాలు అందించాలని కోరారు . నియోజక వర్గం లో విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించి నియోజక వర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## కెజిబివి పాఠశాల స్థితి గతులను సందర్శించిన ప్యానల్ టీమ్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో కెజిబివి పాఠశాల స్థితి గతులనుసందర్శించిన ప్యానల్ టీమ్ జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో అయిజ మండల కేంద్రం లో గల కేజీబివి పాఠశాల ను బుధవారం జిహెచ్ఎం బేబికళ జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నర్సింహ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆదేశానుసారం ప్యానల్ టీం కెజిబివి పాఠశాల ను సందర్శించి పాఠశాల యొక్క స్థితి గతులను, ఉపాధ్యాయుల యొక్క బోధన ను పరిశీలించడం. తో పాటు పాటశాల లో మెను యొక్క వివరాలను విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవి సిబ్బంది కీ ప్యానల్ టీమ్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు,భీమేశ్వర్ రెడ్డి,లక్ష్మి రెడ్డి,శివ శంకర్ రెడ్డి సంపూర్ణ,వెంకటేష్,మమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిలకు మాజీ ఎమ్మెల్యే షిండే లక్ష రూపాయల సహకారం

**మద్నూర్ /డిసెంబర్ 13(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా బిచ్కుంద కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి మహా పడి పూజకు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే లక్ష రూపాయల దైవ భక్తితో సహకారం అందించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ అయ్యప్ప భక్తులకు ఒక దైవ భక్తితో వారి యొక్క ఆశీర్వాదల కొరకు ప్రతి సంవత్సరం అయ్యప్ప భక్తుల యొక్క సేవాలలో ఉండటం జరుగుతుందని తెలిపారు. అయ్యప్ప స్వాములు భక్తి శ్రద్ధ తో ప్రతి రోజు పూజలు నిర్వహించి అన్ని వర్గాల శాంతియుత కొరకు ప్రార్థనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు అస్పత్వార్ అశోక్, మహేష్ స్వామి, ప్రేమ్ సెట్ స్వామి, రమణ స్వామి , బొర్గి సంజీవ్ పాల్గొన్నారు.



## ప్రేమించినోడు చావమన్నాడు...

### ఉరేసుకొని యువతి ఆత్మహత్య





**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 13 (అక్షరం న్యూస్):**
ప్రేమించిన వ్యక్తి పెళ్లి చేసుకోను పోయి చావు అన్నందుకు చెప్యాలా హరిప్రియ (25) అనే యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో చోటు చేసుకుంది. మృతురాలి తండ్రి చెప్యాలా ఆనందం పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు చిన్న కూతురు చెప్యాలా హరిప్రియ హనుమకొండలోని ఓ కాలేజీలో నర్సింగ్ పూర్తి చేసింది. గత రెండు సంవత్సరాలుగా హైదరాబాద్ లోని మెహదీపట్నంలో ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో పని చేస్తుంది. అనారోగ్య సమస్యలతో ఆరు నెలల క్రితం ఇంటికీ వచ్చి ఇంట్లోనే ఉంటుంది. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన గుర్రం రాజేష్ హరిప్రియ ఐదు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ప్రేమించిన రాజేష్ పెళ్లిచేసుకొనని, చావుపో.. అని తన కూతురు చెప్పిందని తండ్రి పిర్యాదులో పేర్కొన్నాడు. మంగళవారం తల్లిదండ్రులు కూలి పనికి వెళ్లగా హరిప్రియ ఇంట్లో ఉంది. సాయంత్రం మృతురాలి అక్క తండ్రికి ఫోన్ చేసి చెల్లె ఉరివేసుకొని చనిపోయిందని చెప్పింది. తల్లిదండ్రులు ఇంటికి వచ్చేసరికి హరిప్రియ బెడ్ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కు చున్నితో ఉరివేసుకొని వేలాడుతూ కనిపించింది. ఐదేళ్లుగా ప్రేమించి పెళ్లికి నిరాకరించడం, చావుపో అనడంతో తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి ఫిర్యాదుతో ములుకనూరు ఎస్సై సాయి బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్తీక మాస ముగింపు మహోత్సవానికి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోకార్తీక మాస ముగింపు మహోత్సవానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. అనంతరం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో కార్తీక మాస ముగింపు సందర్భంగా వీర శైవ సంగం (బలిజ) పెద్దల మరియు వీరశైవ సంగం అధ్యక్షులు కోరి అశోక్ రియల్ ఎస్టేట్ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ వీరభద్ర దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మరియు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం వీర శైవ సంఘం పెద్దలు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల జనార్దన్ రెడ్డి,పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,రంగు శ్రీధర్,భద్రయ్య, పత్తి యుగంధర్,పిజె మల్లికార్జున,గండ్ల విజయ్, అశోక్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కలిసి శుభాకాంక్షలు తెలిపిన వివిధ మండలాల ఎంపీడీవోలు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్13/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఎమ్మెల్సీ ఎమ్మెల్యే కలిసి శుభాకాంక్షలు తెలిపిన వివిధ మండలాల ఎంపీడీవోలు బుధవారం కర్నూల్ ఎమ్మెల్సీ స్వగృహం నందు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు పూలే బొకేలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ మండలాల చెందిన ఎంపీడీవోలు. అనంతరం వివిధ మండలాలలోని సమస్యలపై చర్చించిన వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు మానవపాడు రమణ,వడ్డేపల్లి రవీందర్, అలంపూర్ రాజోలి గోవిందరావు,ఇటిక్యాల రాఘవ,అయిజ సాయి ప్రకాష్,వడ్డేపల్లి యంపిఓ తిరుపతయ్య,

## ఎన్టిపిసిలో17 నుంచి ధనుర్మాహోత్సవాలు ప్రారంభం

జ్యోతి నగర్ డిసెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఈనెల 17 నుంచి ఎన్టిపిసి టౌన్షిప్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నామని హరిహర దేవాలయ కమిటీ విష్ణు సహస్రనామ సమితి నిర్వాహకులు తెలిపారు. ప్రతినిత్యం అర్చన కార్యక్రమం ఉంటుందని 14వ తేదీన గోదారంగ నాయక కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు

## ఎన్ టి పి సి ఏ ఎస్ ఐ చక్రపానికి ఎస్సైగా పదోన్నతి

**జ్యోతి నగర్ డిసెంబర్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న చక్రపాణికి ఎస్సైగా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా ఎన్టిపిసి పోలీస్ స్టేషన్లో బుధవారం ఎస్సై జీవన్ అభినందనలు తెలిపారు. ఇతర పోలీస్ సిబ్బంది సైతం స్వీట్లు పంచి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

## కేసీఆర్ కు ఎంపీ రవిచంద్ర పరామర్శ..

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం రాత్రి యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. రాష్ట్ర ప్రజలందరి దీవెనలు మెండుగా ఉన్నాయని, త్వరితగతిన కోలుకుని ప్రజా సేవకు పునరంకితం కావాలని
ఈ సందర్భంగా రవిచంద్ర సీఎం కేసీఆర్ ను కోరారు.



# ఎమ్మెల్యే కూనంనేని కి స్వాగతం పలికిన నియోజకవర్గ పెండింగ్ పనులు

**2009 లో కూనంనేని ప్రారంభించిన పనులు నేటికి పెండింగ్లోనే... ఎమ్మెల్యే కూనంనేని హయాంలో నైనా కొత్తగూడెం టు నవభారత్ బైపాస్ రోడ్డు పనులు పూర్తయ్యేనా..?**
















**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.12/అక్షరం టౌన్ న్యూస్**

కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఎమ్మెల్యేలు తమ ఆలోచనా విధానం తో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కొందరు కొత్తగూడెం ప్రజల మంచినీటి కల నెరవేస్తే ,ఇంకొందరు ప్రజల కనీస సౌకర్యాల కల్పనకు కృషిచేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యే లు ఎన్నో అభివృద్ధి పనులు చేసినా ఇక్కడి ప్రజలు మాత్రం ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విలక్షణ తీర్పు ఇచ్చారు. ఎన్నికల సమయంలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఎటువైపు ఉన్నారో నాడి పట్టడంలో ఎన్నో సర్వేలు కూడా ఫెయిల్ అయ్యాయి. ఈనెల 2023న జరిగిన ఎన్నికల ఫలితాలు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో ,రాజకీయ విశ్లేషకుల్లో, పార్టీల్లో ఉత్కంఠ రేపాయి. బీఆర్ ఎస్ నుంచి పోటీ చేసిన కొత్తగూడెం సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ,ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జలగం ను కాదని కాంగ్రెస్, టిజెఎస్, టిడిపి మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కు భారీ మెజారిటీతో తో గెలిపించి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గా పట్టం కట్టారు. కానీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు కొత్తగూడెం అభివృద్ధి లో ఎన్నో సవాళ్లు అదిగామిచాల్సి ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2009 లో ఎమ్మెల్యే గా పనిచేసిన కూనంనేని మునుముందు రాబోయే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనే ఆలోచనతో కొత్తగూడెం ట్రాఫిక్ నియంత్రణ కై 2009 లో విద్యానగర్ టు నవభారత్ బైపాస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడమే కాకుండా చాలా వరకు పనులు కూడా పూర్తయ్యాయి. కానీ ఆతర్వాత నుంచి ఇప్పటి వరకు ఎవరు దృష్టి పెట్టక పోవడం వలన కోట్లు వెచ్చించి ప్రజా, పారిశ్రామిక అభివృద్ధి కొరకు కూనంనేని ఆలోచనకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదు. ఇప్పుడు బై పాస్ రోడ్డు సమస్య తీరుతుందని ప్రజలు ఆశతో ఉన్నారు. ఆయన హయాంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల కూడా సాకారమైంది . ప్రత్యేక తెలంగాణ సాధనలో ఎమ్మెల్యే గా కూనంనేని ప్రత్యక్షంగా పాల్గొనడమే కాకుండా సుమారు 500కిమి పాదయాత్ర కూడా చేసారు. తెలంగాణ సాధన పార్టీగా 2014 ఎన్నికల్లో దిగిన అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం ఉమ్మడి జిల్లాలో టిఆర్ ఎస్ పార్టీ నుంచి ఒక్కరే ఎమ్మెల్యే గా గెలవడం విశేషం. కొత్తగూడెం అభివృద్ధి కోసం 2016లో ప్రారంభించిన హరిత హోటల్, ముర్రేడు పై రెండవ బ్రిడ్జి పనులు జరుగుతున్న తరుణంలోనే 2018 ఎన్నికలు రానే వచ్చాయి.2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే గ జలగం , కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గా వనమా పోటీ చేయగా వనమా గెలుపొందారు . 2018లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలుపొందిన వనమా కొత్తగూడెం అభివృద్ధి పేరుతో ఆయన కూడా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా ఐదేళ్ల పాటు పనిచేసినా ఆయన మార్కు అభివృద్ధి చేశారే కానీ పెండింగ్ పనులను పట్టించుకోలేదు. వెరసి ఆయన హయాంలో కూడా ముర్రేడు వాగు కు ఇరువైపులా గ్రౌటింగ్ వాల్ నిర్మించాల్సి ఉంది , కొత్తగూడెం టు నవభారత్, బైపాస్ రోడ్డు ,హరిత హోటల్, కిన్నెరసాని పైపు లైన్ల లీకేజీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య ,మీషన్ భగీరథ, మిగిలి ఉన్న ఇండ్ల పట్టాలు మరియు సమీకృత రైతు బజార్ లాంటి ఎన్నో పెండింగ్ పనులు ఎమ్మెల్యే గా కూనంనేని ని స్వాగతం పలుకుతున్నాయి. ఏది ఏమైనా సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తో ఉన్న సత్సంబంధాలతో కొత్తగూడెం లో ఏంతో కాలంగా పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు సమకూర్చిన కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు కూనంనేని ముందు సవాలుగా నిలబడి ఉన్నాయి.

# చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఇంటింటి పర్యవేక్షణ జరగాలి

**గర్భిణులు, బాలింతలకు రేషన్ అందకపోతే సిడిపిఓలను బాధ్యులను చేసి చర్యలు**
**టిఎస్ ఈడబ్ల్యు ఇంజనీరింగ్ అధికారులపై కలెక్టర్ సీరియస్**
**ప్రతి అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు నిర్మించాలి**
**అంగన్వాడీ సేవలపై సిడిపిఓలు, సూపర్వైజర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించిన**
**జిల్లా కలెక్టర్ : డా. ప్రియాంక అల**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.13 /అక్షరం టౌన్**

గర్భిణి నుండి ఆరోగ్య వంతమైన చిన్నారుల జననం వరకు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అంగన్వాడి సిబ్బందిని సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో అంగన్వాడీ సేవలపై సిడిపిఓలు, సూపర్వైజర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణలోప చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు నూరుశాతం బరువు ప్రక్రియ జరగాలని , ఆన్లైన్ ప్రక్రియలో వ్యత్యాసం ఉండటం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ నమోదుల్లో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. పోషణలోపం ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని 11 ప్రధాన అంగన్వాడీ కేంద్రాల్లో 7 నెలల నుండి 03 సంవత్సరాల వయస్సున్న చిన్నారులు 32,358 మంది, 3-6 సంవత్సరాల వయస్సున్న 27,077 మంది చిన్నారులున్నట్లు వివరించారు. అలాగే 11 ప్రధాన అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 7,436 మంది గర్భిణి మహిళలు, 7,181 మంది బాలింతలకు ఆరోగ్యలక్ష్మి ద్వారా బలవర్ధక ఆహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల నమోదు ప్రక్రియ నూరు శాతం జరగాలని, వ్యత్యాసం ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులకు, బాలింతలకు రేషన్ అందకపోతే సిడిపిఓలను బాద్యులను చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణిలకు, బాలింతలకు రోజువారి మెనూ ప్రకారం ఆహారం అందచేయాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తులు, మరుగుదొడ్లు నిర్మాణానికి




2018 సంవత్సరంలో నిధులు మంజూరు చేస్తే ఎందుకు పూర్తి చేయలేకపోయారని టిఎస్ ఈడబ్ల్యు ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. నిర్మించడానికి కాంట్రాక్టర్లు ముందకురావడం లేదా నిధులు మంజూరు చేసింది మీ దగ్గర పెట్టుకోవడానికి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోషన్వాటికలో చేపట్టిన 55 అంగన్వాడీ కేంద్రాలపై డాక్యుమెంటేషన్తో నివేదికలు అందచేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలల్లో వర్షపు నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు నిర్మించాల్సి ఉన్నదని, ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారని సిడిపిఓలను అడిగితెలసుకున్న కలెక్టర్ జూలూరుపాడు యంపిడిఓతో ఫోన్లో మాట్లాడి వారం రోజుల్లో పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు ఉండాలని వాటిపై నివేదికలు అందచేయాలని చెప్పారు. రానున్న ఫిబ్రవరి మాసం వరకు పూర్తి చేయు విధంగా చర్యలు చేపడతామని, వాస్తవ నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ఏసిడిపిఓలు ప్రాజెక్టుల పరిధిలోని కేంద్రాలను పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పోషణలోపం ఉన్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఇంటింటి పర్యవేక్షణ జరగాలని చెప్పారు. రానున్న నెలరోజుల్లో చిన్నారుల ఆరోగ్యంలో ప్రగతి రావాలని సూచించారు. పోషణలోప చిన్నారుల ఆన్లైన్ ప్రక్రియలో సిగ్నల్స్ సమస్య ఉన్నదని సిడిపిఓలు తెలుపగా లిఖితపూర్వకంగా వ్రాసివ్వాలని చెప్పారు. జిల్లా శిశు, మహిళా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి అంగన్వాడీ కేంద్రాల ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను పవర్పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా శిశు, మహిళా వయోవృద్ధుల సంక్షేమ అధికారి విజేత, అన్ని సిడిపిఓలు, ఏసిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కి 'తెలంగాణ బిజినెస్ అవార్డ్-2023

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)**

వైద్యరంగంలో ఎండోక్రినాలజీ,మధుమేహం,జనరల్ మెడిసిన్,క్రిటికల్ కేర్ విభాగాల్లో అందిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అత్యాధునిక వైద్య సేవలుకు కాను
తెలంగాణ బిజినెస్ అవార్డ్స్-2023 లో కావ్య హాస్పిటల్స్ ఖమ్మం కి 'మోస్ట్ ఇన్నోవేటివ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్' అవార్డు లభించింది.హైదరాబాద్ లో ఎస్ ఎన్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన అవార్డ్స్ వేడుకలో కావ్య హాస్పిటల్స్ సియిఒ డా.కావ్యచంద్ యలమూడి అవార్డు ను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి మరియు సిబ్బంధి పాల్గొని హర్షం వ్యక్తం చేశారు






## ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగే విధంగా ప్రసవ ప్రణాళిక తయారు చేయాలి.

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్.**



నాగర్ కర్నూల్ డిసెంబర్ 13(అక్షరం న్యూస్)
ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలో నే జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ లాల్ సిబ్బంది కి సూచించారు
బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో డెప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ. లు, ప్రోగ్రామ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ ఈ సమావేశంలో మాట్లాడుతూ. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని కార్యక్రమాల అమలును విజయవంతం చేయాలన్నారు, గర్భిణీల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, హైరస్కు గర్భవతులను తప్పనిసరిగా ప్రాంతీయ ఆసుపత్రులకు పంపించాలని , హెరిస్కు గర్భవతులను కాన్పు తేదీకి పది రోజులు ముందుగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వంద శాతం కాన్పులు అయ్యే విధంగ పక్కగా ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలన్నారు, ప్రైవేట్ ఆస్పత్రిలో కాన్పు జరిగితే, ఆ సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జీవన శైలి వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులకు కాంబినేషన్ డ్రగ్స్ అందుబాటులోకి వచ్చాయని, ఎవరు కూడా ప్రైవేట్ లో వెళ్లకుండ ఈ కాంబినేషన్ మందులు వాడుకునే విధంగా వారికి అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు.వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం , శని వారాలలో నిర్వహించే సేషన్ లలో డ్యూ లిస్ట్ ప్రకారం ప్రతి చిన్నారికి వాక్సిన్ అందించిన వెంటనే యూ విన్ పోర్టల్ లో నమొదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ దాసు, ప్రోగ్రాం అధికారులు జిల్లా కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## కేకే మహేందర్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్**



**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/డిసెంబర్ 13(అక్షర న్యూస్)**

గంభీరావుపేట మండల కేంద్రంలో నిన్న జరిగినటువంటి బిఆర్ఎస్ నాయకుల పత్రిక సమావేశాన్ని ఖండిస్తూ ఈరోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించి సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తూ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు అరుణ స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు.స్థానిక జిల్లా పరిషత్ సభ్యురాలు విజయ.ను ఉద్దేశిస్తూ వారిద్దరికీ తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలం భర్తలు ఆదిపత్యం చలా ఇస్తూ చలామణి అవుతున్నారని వీరిద్దరిని తగిన గౌరవం ఇవ్వడం లేదని అదేవిధంగా దొరలు కొనసాగిస్తున్న పాలన పైన విమర్శించడం జరిగింది తప్ప మరే ఉద్దేశం లేదని మహిళలను గౌరవించే విధానంలో కేకే మహేందర్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని తెలిపారు ....
అధికారాన్ని కోల్పోయిన మీ పార్టీలో ఉన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,కేకే మహేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ప్రజలు ఎవరికి ఆశీర్వదించారో అందరికీ తెలుసునని గత ఎన్నికల్లో 90 వేల మెజారిటీ తోటి గెలిచిన కేటీఆర్ మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేవలం 28 వేల ఓట్లకే పరిమితం కావడం దేనిని సూచిస్తుందో రాజకీయ పరిజ్ఞానం ఉన్న తోట ఆగయ్య సమాధానం చెప్పాల్సిందిగా చెప్పారు అభివృద్ధి పేరు మీద అవినీతి చేస్తూ ప్రతి మండలంలో నలుగురు నాయకులు ప్రజల ఆస్తులను కొల్లగొట్టడం తప్ప పేద ప్రజలను పీడించడం తప్ప ఏనాడు కూడా పీడిత జనాలను అభివృద్ధి పరచడంలో ప్రయత్నించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు ఈరోజు కేకే మహేందర్ రెడ్డి పై విమర్శలు చేస్తున్న ఆగయ్య నాడు తెలంగాణ ఉద్యమంలో కేకే మహేందర్ రెడ్డి వెంబట ఉండి రాజకీయ ఓనమాలు నేర్చుకున్న మాట వాస్తవం కాదా అని గుర్తు చేశారు నాడు తెలంగాణ ఉద్యమంలో సిరిసిల్ల నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమాన్ని ప్రతి గడపకు తీసుకువెళ్లిన ఘనత కేకే మహేందర్ రెడ్డి ది కాదా ఒక్కసారి ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్,పట్టణ శాఖ అధ్యక్షుడు పాపా గారి రాజు, గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏడ పోయిన ప్రభాకర్,జంగం రాజు,ఎర్ర నరసయ్య,మల్లయ్య,విట్టల్ గౌడ్ గంగరాజు గౌడ్,గణేష్ కుమార్,అర్మాన్ నాంపల్లి, కుమ్మరి శంకర్,అస్లాం, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు

## దళిత రైతు బిడ్డ మల్యాల నందం కు న్యాయం చేయాలి

**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -13 (అక్షరం న్యూస్):**

కోనరావుపేట కొండాపూర్ గ్రామంలో గతంలో తనకు ఇచ్చిన భూమిని తిరిగి లాక్కుంటున్నారని అధికారుల ముందే పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన మల్యాల నందం (మాజీ నక్సలైట్) ను ఈ రోజు విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు కలిసి సిరిసిల్ల ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నందం ను పరామర్శించి అతని ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ మావోయిస్టు ప్రాబల్యం ఉన్న సమయంలో నాటి ప్రభుత్వాలు అన్నలో ఉన్న దళిత బిడ్డ లను లొంగిపొండి , జనజీవన స్రవంతిలో కలువండి మీకు బ్రతుకుతెరువు చూపిస్తామని చెప్పి ఆయన పిలుపు మేరకు అనేక మంది దళిత బిడ్డ లు జన జీవన స్రవంతిలో కలువడం జరిగిందని..అందులో ఒకరు అయిన మల్యాల నందం తండ్రి/ రంగయ్య కూడా ఉన్నారని అతనికి ఆనాటి ప్రభుత్వం బ్రతుకు దెరువు కోసం కొండాపురం గ్రామా శివారులో సర్వే నెంబర్ 116 ఏ లొ ఎకరం నరా, భూమిని అందించడం జరిగిందని, నాటి నుండి 10 సం. లుగా భూమిని సాగు చేసుకుంటూ జీవన సాగిస్తున్న తరుణంలో నెల క్రితం సర్వేయర్ కుమార్ వచ్చి ఈ భూమి నీ రికార్డ్ చేయాలంటే 50 వేలు ఇవ్వాలని, లేదంటే ఫారెస్ట్ ఏరియాలో కలిసి తను అని బెదిరించడం జరిగిందన్నారు. పేద బిడ్డ మల్యాల నందం అంత ఇవ్వలేనని చెప్పడంతో..10 రోజుల తరువాత రెవెన్యూ అధికారులు ఎమ్మార్వో తో సహా ఫారెస్ట్ అధికారులతో వచ్చి సాగు చేస్తున్న భూమి నీది కాదని , జెసిబి సహాయం తో పొలంలోకి దిగి కంచె వేసే ప్రయత్నం లో అధికారులను వేడుకున్న వినకపోవడంతో గత్యంతరం లేక అధికారుల ముందే పురుగుల మందు తాగడం, ఒక పేద దళిత బిడ్డపై అధికారులు ఇంత దౌర్జన్యంగా వ్యవహరించిన తీరు సిగ్గు చేటన్నారు. వెంటనే ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి ఈ చర్యకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని , అలగే వెంటనే బాధిత కుటుంబం మల్యాల నందం కు ఇచ్చిన భూమి కి పట్ట కలిపించి వారికి న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో రేపటి రోజుల్లో విద్యార్థి ప్రజా సంఘాలు దళిత యువజన సంఘాలను ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రజా సంఘాలు నాయకులు లంబడ ఐక్య వేదిక జిల్లా అద్యక్షులు నరేష్ నాయక్, డివైఎఫ్ఐ నాయకులు మల్లారపు అరుణ్, గాంతుల మహేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లారపు ప్రశాంత్, అనీల్, మనోజు ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అంగురీ రంజిత్, ప్రణీత్, భీమ్ ఆర్మీ జిల్లా అద్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, దళిత యువజన సంఘాల నాయకులు సద్దాం,రాజు కుమార్, స్వామి సుమన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులలో చర్చ జరగాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులకు లాభదాయక పంటల సాగు దిశగా అడుగులు
- ఆయిల్ పామ్ సాగుకు ప్రతి ఎకరానికి ప్రభుత్వం సంవత్సరానికి 4200 సబ్సిడీ అందజేత
- రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వినియోగించేలా అవగాహన
- కూరగాయలు, పండ్ల సాగు సెరికల్చర్ దిశగా రైతులు ఆలోచించాలి
- రైతు వేదికలను సంపూర్ణంగా వినియోగించుకుంటూ ఆధునిక సాగు పద్దతులపై అవగాహన పొందాలి
- రాఘవపూర్ లోని రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -13 అక్షరం న్యూస్:** ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులలో చర్చ జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న వెంకటేశ్వర్లు అనే రైతు పొలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. వెంకటేశ్వర్లు అనే రైతు తనకు ఉన్న 5 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నానని, ప్రభుత్వం నుంచి సబ్సిడీ కింద 21 వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని రైతు తెలిపారు. అనంతరం రాఘవపూర్ లోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా చర్చించి మంచి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం వివిధ పంటలకు అందించే ప్రోత్సాహకాలను, మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్, తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పిస్తారని, చివరికి రైతు మాత్రమే దానిపై నిర్ణయం తీసుకొని చర్య తీసుకోవాల్సి ఉంటుందని, తమలో తాము చర్చించుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాలలో వరి ధాన్యం అధికంగా పండుతుందని, మార్కెట్లో అవసరానికి మించి అదనంగా ధాన్యం దిగుబడి వస్తున్నందున డిమాండ్, రైతుల ఆదాయం పడిపోతుందని అన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా లాభదాయక పంటల సాగు దిశగా రైతులు దృష్టి సారించాలని కలెక్టర్ కోరారు. మన దేశంలో వినియోగించే వంటనూనె ఇతర దేశాల నుంచి దిగుబడి చేసుకుంటు న్నామని,ఆయిల్ పామ్ సాగుతో పాటు మొదటి 3 సంవత్సరాల పాటు అంతర్ పంటల సాగు వల్ల రైతులు ఆదాయం పొందే అవకాశం ఉందని, 4వ సంవత్సరము నుంచి ఎకరానికి అధిక ఆదాయం వస్తుందని, నాటిన ఆయిల్ పామ్ మొక్కను 3 నుండి 4 సంవత్సరాలు కాపాడుకుంటే 30 సంవత్సరాల పాటు మన కుటుంబానికి జీవనోపాధి కల్పిస్తూ ఆయిల్ పామ్ సాగు తోడ్పాటు నిస్తుందని, కోతుల బెడద, ఇతర జంతువుల నుండి ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు 213 రూపాయల విలువ గల మొక్కను ప్రభుత్వం 193 రూపాయల సబ్సిడీతో కేవలం 20 రూపాయలకు అందిస్తుందని, అంతే కాకుండా ప్రతి సంవత్సరం ఎకరానికి రూ.4 వేల 200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు 16 వేల 800 రూపాయలు అంతర పంటకు సబ్సిడీ అందించడం జరుగుతుందని తెలిపారు.డ్రిప్ కు 12.5 ఎకరాలకు ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం , బి.సి లకు 90, ఓ.సి. లకు 5 ఎకరాల లోపు 90, 5 ఎకరాలు దాటితే 80 శాతం డ్రిప్ సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూ విస్తీర్ణంలో కొంతమేర భూమిని ఆయిల్ పామ్ , కూరగాయలు పండ్లు సెరికల్చర్, మొదలగు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ఆలోచించాలని, రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు, సలహాలు అందించేందుకు రైతు వేదికలు, ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంటాయని కలెక్టర్ తెలిపారు. రైతులు పండించే ఆయిల్ పామ్ ను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తుందని, రైతులకు అధిక లాభం కల్పించే దిశగా అవసరమైన కార్యాచరణను అమలు చేస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు అందించే ప్రోత్సాహకాలను అధికారులు వివరిస్తారని , ఆధునిక సాగు పద్ధతులను రైతులకు అందించేందుకు నిర్మించిన రైతు వేదికలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, నూతన సాగు పద్ధతులపై నిరంతరం అవగాహన కార్యక్రమాలను నిర్వహించా లని కలెక్టర్ అధికారులకు సూచించారు. వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగం వీలైనంతవరకు తగ్గించాలని, వాటి వల్ల భూసారం తగ్గుతుందని, కాలుష్యం పెరుగుతుందని , రైతులు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేసే విధానాన్ని అలవర్చుకోవాలని, దీనిపై అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు రాబోయే వానాకాలం నుంచి పచ్చి రొట్టె విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాఘవ్ పూర్ గ్రామంలో నూతన సాగు పద్ధతులను అవలంబిస్తున్న మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు అనే రైతులను కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం కలెక్టర్ ఎఫ్.పి. ఓ ల ఏర్పాటుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయ అధికారిని అలివేణి, వ్యవసాయ విస్తరణ అధికారులు స్పందన, శిరీష, సువర్ణ, శ్వేత, కల్పన, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధులు, రైతు మల్లారెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా | కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- జనవరి 6 న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల
- జనవరి 22 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తుల స్వీకరణ
- ఓటరు జాబితా రూపకల్పనపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 13 అక్షరం న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఓటరు జాబితా రూపొందించుటపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పించేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. ఓటరు జాబితా సవరణ 2024 కు ముందు పోలింగ్ కేంద్రంలో 1450 కంటే ఎక్కువ ఓటర్లు ఉండకుండా పోలింగ్ కేంద్రాల పునర్ వ్యవస్థీకరణ చేయాలని, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వాటికి సంబంధించి సంపూర్ణ సమాచారం అందించాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఓటరు జాబితా సవరణ 2024 లో భాగంగా జనవరి 6, 2024న ముసాయదా ఒటరు జాబితా విడుదల చేస్తామని, జనవరి 22, 2024 వరకు సదరు జాబితాపై అభ్యంతరా లను, నూతన ఓటరు దరఖాస్తులను సమర్పించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ఫిబ్రవరి 2, 2024 లోగా అభ్యంతరాలను, ఓటర్ క్లెయిమ్స్ ను పూర్తి స్థాయిలో పరిష్కరించి, ఫిబ్రవరి 8, 2024న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని పేర్కొన్నారు. నూతన ఓటరు దరఖాస్తుల స్వీకరణ కోసం పోలింగ్ కేంద్రాల వద్ద శనివారం, ఆదివారం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ రోజు బూత్ స్థాయి ఏజెంట్లు సైతం బూత్ స్థాయి అధికారులతో అందుబాటులో ఉంటారనీ కలెక్టర్ తెలిపారు. నూతన పోలింగ్ కేంద్రం ప్రతిపాదించే పక్షంలో పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల పరిసరాలలో ఎక్కడ రాజకీయ పార్టీల కార్యాలయాలు ఉండవద్దని కలెక్టర్ తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం ఓటరు జాబితా రూపకల్పన కీలక పాత్ర పోషిస్తుందని, అర్హులైన వారందరికీ తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించే విధంగా సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి శశిభూషణ్, భాజాపా పార్టీ ప్రతినిధి పొలసాని సంపత్ రావు, బి.ఎస్.పి పార్టీ ప్రతినిధి ఆర్.శారద, తెదెపా ప్రతినిధి అక్కపాక తిరుపతి, బీఆర్ఎస్ ప్రతినిధి ఉప్పు రాజ్ కుమార్, సిపిఎం ప్రతినిధి సిపెల్లి రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## "ఎమ్మెల్యే కూనంనేనికి స్వాగతం పలుకుతున్న నియోజకవర్గ పెండింగ్ పనులు"










- 2009లో కూనంనేని ప్రారంభించిన పనులు నేటికి పెండింగ్లోనే...
- ఎమ్మెల్యే కూనంనేని హయాంలో నైనా కొత్తగూడెం టు నవభారత్ బైపాస్ రోడ్డు పనులు పూర్తయ్యేనా..?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.12/అక్షరం టౌన్ న్యూస్:** కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఎమ్మెల్యేలు తమ ఆలోచనా విధానం తో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కొందరు కొత్తగూడెం ప్రజల మంచినీటి కల నెరవేస్తే ,ఇంకొందరు ప్రజల కనీస సౌకర్యాల కల్పనకు కృషిచేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఇప్పటి వరకు పనిచేసిన ఎమ్మెల్యే లు ఎన్నో అభివృద్ధి పనులు చేసినా ఇక్కడి ప్రజలు మాత్రం ఎన్నికలు ఎప్పుడు వచ్చిన విలక్షణ తీర్పు ఇచ్చారు. ఎన్నికల సమయంలో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు ఎటువైపు ఉన్నారో నాడి పట్టడంలో ఎన్నో సర్వేలు కూడా ఫెయిల్ అయ్యాయి. ఈనెల 2023న జరిగిన ఎన్నికల ఫలితాలు కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో ,రాజకీయ విశ్లేషకుల్లో, పార్టీల్లో ఉత్కంఠ రేపాయి. బీఆర్ ఎస్ నుంచి పోటీ చేసిన కొత్తగూడెం సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ,ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జలగం ను కాదని కాంగ్రెస్, టిజెఎస్, టిడిపి మిత్రపక్షాలు బలపర్చిన సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కు భారీ మెజారిటీతో తో గెలిపించి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే గా పట్టం కట్టారు. కానీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు కొత్తగూడెం అభివృద్ధి లో ఎన్నో సవాళ్లు అదిగామిచాల్సి ఉందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. 2009 లో ఎమ్మెల్యే గా పనిచేసిన కూనంనేని మునుముందు రాబోయే ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలనే ఆలోచనతో కొత్తగూడెం ట్రాఫిక్ నియంత్రణ కై 2009 లో విద్యానగర్ టు నవభారత్ బైపాస్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడమే కాకుండా చాలా వరకు పనులు కూడా పూర్తయ్యాయి. కానీ ఆతర్వాత నుంచి ఇప్పటి వరకు ఎవరు దృష్టి పెట్టక పోవడం వలన కోట్లు వెచ్చించి ప్రజా, పారిశ్రామిక అభివృద్ధి కొరకు కూనంనేని ఆలోచనకు పూర్తి స్థాయిలో న్యాయం జరగలేదు. ఇప్పుడు బై పాస్ రోడ్డు సమస్య తీరుతుందని ప్రజలు ఆశతో ఉన్నారు. ఆయన హయాంలోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల కూడా సాకారమైంది . ప్రత్యేక తెలంగాణ సాధనలో ఎమ్మెల్యే గా కూనంనేని ప్రత్యక్షంగా పాల్గొనడమే కాకుండా సుమారు 500కిమి పాదయాత్ర కూడా చేసారు. తెలంగాణ సాధన పార్టీగా 2014 ఎన్నికల్లో దిగిన అప్పటి టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జలగం ఉమ్మడి జిల్లాలో టిఆర్ ఎస్ పార్టీ నుంచి ఒక్కరే ఎమ్మెల్యే గా గెలవడం విశేషం. కొత్తగూడెం అభివృద్ధి కోసం 2016లో ప్రారంభించిన హరిత హెూటల్, ముర్రేడు పై రెండవ బ్రిడ్జి పనులు జరుగుతున్న తరుణంలోనే 2018 ఎన్నికలు రానే వచ్చాయి.2018లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే గ జలగం , కాంగ్రెస్ మిత్రపక్షాలు బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గా వనమా పోటీ చేయగా వనమా గెలుపొందారు . 2018లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గా గెలుపొందిన వనమా కొత్తగూడెం అభివృద్ధి పేరుతో ఆయన కూడా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గా ఐదేళ్ల పాటు పనిచేసినా ఆయన మార్కు అభివృద్ధి చేశారే కానీ పెండింగ్ పనులను పట్టించుకోలేదు. వెరసి ఆయన హయాంలో కూడా ముర్రేడు వాగు కు ఇరువైపులా గ్రౌటింగ్ వాల్ నిర్మించాల్సి ఉంది , కొత్తగూడెం టు నవభారత్, బైపాస్ రోడ్డు ,హరిత హెూటల్, కిన్నెరసాని పైపు లైన్ల లీకేజీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య ,మీషన్ భగీరథ, మిగిలి ఉన్న ఇండ్ల పట్టాలు మరియు సమీకృత రైతు బజార్ లాంటి ఎన్నో పెండింగ్ పనులు ఎమ్మెల్యే గా కూనంనేని ని స్వాగతం పలుకుతున్నాయి. ఏది ఏమైనా సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తో ఉన్న సత్సంబంధాలతో కొత్తగూడెం లో ఏంతో కాలంగా పెండింగ్ ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు సమకూర్చిన కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు కూనంనేని ముందు సవాలుగా నిలబడి ఉన్నాయి.







## వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన






**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 13 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం రాఘవపూర్ రైతు వేదికలో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీ ముజమిల్ ఖాన్ హాజరై పాల్గొన్నారు. ఎఫ్ బి ఓ సభ్యత్వం నమోదు చేయడం జరిగింది.ప్రతి రైతు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని , ఆధునిక పద్ధతులను తోపాటు మార్కెటింగ్ వ్యవస్థ పై అవగాహన కల్పించుకుని వ్యవసాయ ఉత్పత్తులను అధిక దిగుబడులను సాధించడానికి కృషి చేయాలన్నారు ఆయిల్ ఫామ్ సాగును కూడా ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ, డి హెచ్ ఎస్ ఓ, హెచ్ ఓ, అల్ ఏ ఓ, ఎఫ్ బి ఓ డైరెక్టర్స్ కోఆర్డినేటర్ చక్రపాణి అకౌంటెంట్ రైతులు పాల్గొన్నారు

## గుండెపోటుతో అక్కడికక్కడే మృతిచెందిన వ్యవసాయ కూలీ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 13 అక్షరం న్యూస్ :** మండలంలోని వ్యవసాయ కూలీ గుండెపోటుతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు వివరాలకు వెళ్తే మొట్లపల్లి గ్రామానికి చెందిన జిలకర పోషం అనే వ్యవసాయ కూలీ కుటుంబ పోషణ కొరకు నిత్యం కూలి పనికి వెళ్తూ ఉండేవాడు,అందులో భాగంగా బుధవారం రోజున కిష్టంపేట గ్రామానికి వ్యవసాయ పనులు నిమిత్తం కూలి పనికి వెళ్లగా, పని మధ్యలో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. గతంలో మృతుని భార్య కొమురమ్మ కూడా గుండెపోటుతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. అలాగే మృతునికి ఇద్దరు కుమారులు రమేష్ బాలకృష్ణ ఉన్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీ కుటుంబ సభ్యులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు, సర్పంచ్ శ్యామ్ కోరుతున్నట్లు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పిఆర్వో గా విజయ్ కుమార్



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 13/ అక్షరం న్యూస్ :** కారేపల్లి మండలం కొత్త కమలాపురంనకు చెందిన దూదిపాళ్ల విజయ్ కుమార్ ఢిల్లీలో రేవంత్ రెడ్డికి పిఆర్వో గా నియమితు లైనారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. సీనియర్ పాత్రికేయుడైన దూదిపాళ్ల విజయ్ కుమార్ఓప్రముఖ దినపత్రికలో ఢిల్లీలో పని చేస్తున్నారు. ఆయన ప్రతిభను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం పిఆర్వో గా నియమించింది.

## నేడు కొత్త చాంబర్ లోకి మంత్రి పొంగులేటి

- .ఉదయం 9గంటలకు ముహూర్తం



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ డిసెంబర్ 13 /అక్షరం న్యూస్ :** రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్ లోకి గురువారం ప్రవేశం చేయనున్నారు. అనంతరం ఆయా శాఖల మంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారు. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ 10, 11, 12 లో ఉదయం 9గంటలకు ఆసీనులు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు వచ్చి కలవొచ్చని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం తెలిపారు.

## కారుణ్య నియామాకాలు చేపట్టి సింగరేణి కుటుంబాల్లో ఆనందం నింపిన టిబిజికెఎస్

- సింగరేణి సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకుంది తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం
- తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలుపే లక్ష్యంగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ ప్రచారం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.13/ అక్షరం న్యూస్:** సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా ప్రభుత్వ రంగ సంస్థగా ఉండాలంటే ఏకైక మార్గం బిఆర్ఎస్ గెలుపెనని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం. డి.రజాక్ ఎన్నిక ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గెలుపే లక్ష్యంగా ఏరియా వర్క్ షాప్ నందు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ వర్క్ షాప్ ఉద్యోగులను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రజాక్ మాట్లాడుతూ సింగరేణికి శ్రీ రామరక్ష తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అని, సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా ప్రభుత్వ రంగ సంస్థగా ఉండాలంటే ఏకైక మార్గం బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంమేనని ఇది అందరికీ తెలుసున ని,గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో కారుణ్య నియమకాలు చేపట్టి యువ కులకు సింగరేణిలో ఉద్యోగం రావడంతో చాలా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని, సింగరేణిలో నూతన ఎక్టర్నల్ ఉద్యోగాలు, తెలంగాణ ఇంక్రిమెంట్, గృహ రుణం పది లక్షల పై వడ్డీ చెల్లింపు, ఉచిత కరెంటు, ఉచిత ఏసి సౌకర్యం, పది రెట్లు మ్యాచింగ్ గ్రాంట్, ఉన్నత చదువుల్లో ఫీజు రియంబర్స్మెంట్, అంబేద్కర్ జయంతి సెలవు దినము, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్, ఆప్షనల్ సెలవు దినము. కార్మికుల తల్లిదండ్రులకి ఉచిత కార్పొరేట్ వైద్యం ,ఎం ఎం సి 25 లక్షలకు పెంపు, ఏక మొత్తంలో చెల్లింపు క్యాడర్ స్కీం అమలు ,వృత్తి పన్ను శాశ్వత రద్దు ఇలా చెప్పుకుంటూ ఎన్నో సంక్షేమ పథకాలను కార్మికులకు చెందేలా చేసిందని వివరించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో కార్మికులు బాణం గుర్తుకే ఓటు వేయాలని ప్రతి ఒక్క ఉద్యోగికి అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి యం.డి సత్తార్ పాష, కే. నాగమోహన్, యాకుబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, శ్రీమాన్ నారాయణ, పి.ఆర్.సి.రెడ్డి, టిఆర్ఎస్ రాజు, దుర్గ ప్రసాద్, కె.వి.రెడ్డి జయరాజ్, బాబుద్దీన్,బి. గోపాల్, టి.రమేష్,గోగ్గల శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## వివేక్‌ను మంత్రిని చేస్తేనే అట్టడుగు వర్గాలకు న్యాయం

- జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తాడూరి శ్రీమాన్



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 13 అక్షరం న్యూస్:** చెన్నూరు శాసనసభ్యులు కాకా వెంకటస్వామి తనయుడు గడ్డం వివేక్ వెంకటస్వామిని బుధవారం పెద్దపెల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామిని రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకొని అట్టడుగు వర్గాల ప్రజల ఆశయాలను నెరవేర్చినట్లు అవుతుందని అన్నారు పెద్దపల్లి పట్టణ అంబేద్కర్ కూడలి వద్ద చెన్నూర్ శాసనసభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరు శ్రీమన్నారాయణ తో పాటు సంఘ నేతలు వివేక్ ను ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ యువజన నాయకులు సందీప్ శ్రావణ్ దళిత నాయకులు గణపతి పాల్గొన్నారు

## ఎమ్మెల్యే విజయ్‌ని ఘనంగా సత్కరించిన అర్చకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా డిసెంబర్ 14 అక్షరం న్యూస్:** అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో పెద్దపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావుని ఎలిగేడు మండలంలోని శివపల్లి గ్రామ నివాసంలో ఘనంగా శాలువాలతో సత్కరించి ఆశీర్వదించారు. అనంతరం వారి సమస్యలను ఎమ్మెల్యేకి వినతి పత్రం ద్వారా అందజేశారు. దానికి విజయరమణ రావు సానుకూలంగా స్పందించి తప్పకుండా వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరి సతీష్ శర్మ గారు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నవీన్ శర్మ గారు, కాండూరి వాసు, పర్వతగిరి గురుమూర్తి, కాండూరి దామోదర చార్యులు, శిరంగం వెంకట చారి, వెంకటేశ్వర శర్మ, భాస్కర శర్మ, సంతోష్ శర్మ, రమేష్ శర్మ, రాజు శర్మ, మహేష్ శర్మ గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భద్రయ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చందర్



**గోదావరిఖనిది ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్:** గోదావరిఖ గాంధీనగర్ లో నివాసి భద్రయ్య బుధవారం మరణించగా వారి కుటుంబాన్ని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరమర్శించారు.నాయకులు గాధం నందు,మేకల సమ్మయ్య యాదవ్ ఉన్నారు.

## చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ ను అభినందించిన కాంగ్రెస్ శ్రేణులు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్:**మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిచి రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ వివేక్ వెంకటస్వామి బుధవారం చెన్నూర్ వెళ్తుండగా గోదావరిఖని బి గెస్ట్ హౌస్ సమీపంలో సంఘటిత, అసంఘటితరంగ కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.పుష్ప గుచ్ఛం అందజేసి శాలువా తో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దీటి బాలరాజ్, రామగుండం ఏరియా నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, సంతోష్ రావు, ఉల్లంగుల రమేష్, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవా రం అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గా మదన్ మోహన్ భారీ మెజార్టీతో గెలు పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయ కులు కురుమ సాయిబాబా నాగం గోపి కృ ష్ణ లు కలిసి అయ్యప్ప ఆలయంలో ముం దుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి స్వాములకు అన్నదాన కార్యక్రమా న్ని చేపట్టారు ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన మదన్మోహన్ అన్ని రంగాల్లో రాణించాలని ఆయనకు మంత్రివర్గంలో చోటు దక్కాలని భగవంతునితో కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు మహి ళలు తదితరులు పాల్గొన్నారు

# రైతు లోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యచరణ చేపట్టాలి...

- మంత్రి తుమ్మల.
- వ్యవసాయ కార్పొరేషన్లు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి.
- 14 వ్యవసాయ కార్పొరేషన్ల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 13 / అక్షరం న్యూస్ :** ప్రపంచంవ్యాప్తంగా వస్తున్న మార్పులను అనుగుణంగా ప్రస్తుత పోటీని తట్టుకునేలా సాంకేతికతను అందిపుచ్చుకుని అన్నదాతలకు ఉపయోగపడేలా కార్పొరేషన్లు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై మూడోరోజూ తుమ్మల సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో వ్యయసాయ 14 కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. టీఎస్ ఆయిల్ ఫెడ్ టీఎస్ ఆగ్రోమార్క్ ఫెడ్ టీఎస్ డీసీ టీఎస్ ఎస్ ఓసీఏ ట్రైబ్స్ హాకా తదితర కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ కార్పొరేషన్లు విజయవంతంగా రైతులకు సేవలు అందించేందుకు అవసరమైన పద్దతులను అవలంభించాలన్నారు. పంటల సాగులో ఇతర దేశాలు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను మనం అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి అత్యాధునిక పద్దతులను అందిపుచ్చుకుని రైతులకు లబ్ధిచేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్లు కేవలం వ్యాపార దృక్పథంతోనే పనిచేయవద్దని రైతులకు ఉపయోగపడేలా విధానాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత పద్దతులకు స్వస్తిపలికి సరికొత్త విధానాలతో రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టేలా కార్పొరేషన్లు పనిచేయాలన్నారు. ప్రతీ కార్పొరేషన్ సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకుని సమర్థంగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని దిశానిర్దేశంచేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని వాటిని సక్రమమైన పద్దతుల్లో అమలు పరిచేలా కార్పొరేషన్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ దిశగా ఇప్పటి వరకు కార్పొరేషన్లు చేసిన కృషి ఏంటో పూర్తి నివేదిక సమర్పించాలని ఆయా కార్పొరేషన్ల అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విధానాలకైనా వెంటనే స్వస్తిపలకాలని సూచించారు. ప్రైవేటు కంపెనీలకు లబ్ధిచేకూర్చే యంత్రాలు ఎరువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దన్నారు. అన్నిరకాల కార్పొరేషన్ల అభివృద్ధికి వెంటనే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే ఐదేళ్ల కు అవసరమయ్యేలా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా రైతులు సంతోషంగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యానశాఖ భూములను వెంటనే శాఖపరంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ల పనితీరుపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని రావాలి
- పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -13 అక్షరం న్యూస్:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం కొనుగోలు చేసేందుకు అవసరమైన అన్ని రకాల మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమయంలో ఇబ్బందులు ఎదురైన సందర్భంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. రైతులు ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు,టార్పాలిన్లు, క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్రక్ షీట్ లో జనరేట్ చేయాలని , రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, హార్టికల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పీఠాన్ని చూసి పిరాయించే నాయకులను నమ్మకండి











- పైరవీలకె పరిమితమౌతారు తప్ప కార్మికులకు పని చేయరు
- జీడికే టూ ఇంక్లైన్ ఓసిపి 5 లో జరిగిన గేట్ మీటింగ్ లలో ఏఐటియుసి నాయకులు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్:** సింగరేణిలో ప్రస్తుతం ఏడవ సారి జరుగుతున్న ఎన్నికల్లో అధికార పీఠాన్ని చూసి పిరాయించే నాయకులను నమ్మకండని, పైరవీలకెపరిమితమౌతారు తప్ప కార్మికులకు పని చేయరని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు,మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కే స్వామి,బ్రాంచి కార్యదర్శి ఆరేల్లి పోశం, సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్ లు పేర్కొన్నారు. బుధవారం సింగరేణి ఏరియాలోని జీడికే టూ ఇంక్లైన్, ఓసిపి5 లలో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లలో వారు పాల్గొని మాట్లాడుతూ అధికార రాజకీయాలకు అలవాటు పడిన అవినీతి నాయకులు ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఊసరవెల్లి రంగులు మార్చడం పిరాయింపులకు పాల్పడడం అలవాటుగా మారిందని అలాంటి వారిని నమ్మితే మోసపోతామని వారు పైరవీలకె పరిమితమౌతారని వారు ఉద్ఘాటించారు. బిఆర్ఎస్ గా మారిన టిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలుగా టిబిజికేఎస్ నిర్వాహకం గని కార్మికులు గుర్తెరిగిందేనని అటువంటి సంగతులు పునరావృతం కాకుండా ఓటు ద్వారా మంచి తీర్పునివ్వాలని వారు కోరారు.టిడిపి,టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల్లో ఎవరు ప్రభుత్వంలో ఉన్నా సింగరేణి లో చెక్కుచెదరకుండా నిత్యం కదలికలో ఉన్నటువంటి యూనియన్ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అని వారు పేర్కొన్నారు.నిస్వార్థంగా, నిబద్ధతగా కార్మిక వర్గం కోసం అంకితమై పనిచేసే సంఘం,నిజాయితీకి చిరునామా ఏఐటియుసి యూనియన్ అని వారన్నారు.లెక్కలేనన్ని అగ్రిమెంట్లు చేసిన ఘనత,హక్కులు సాధించిన చరిత్రఏఐటియుసి దేనని,కనుక ఈ ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపై ఓటు వేసి ఏఐటియుసి ని గెలిపించాలని వారు కార్మిక లోకానికి విజ్ఞప్తి చేశారు.సింగరేణి వ్యాప్తంగా వందలాది మంది యువ కార్మికులు ఏఐటియుసి కి ఆకర్షితులై చేరుతున్నందుకు స్వాగతిస్తూ వారు రెడ్ సెల్యూట్ తెలిపారు. జీడికే టూ ఇంక్లైన్,ఓసిపి 5 లో టిబిజికేఎస్ యూనియన్ కు చెందిన నాయకులు ఏలేశ్వరం సత్యనారాయణ,ఇ.రాజిరెడ్డి లతో పాటు వివిధ సంఘాల కు చెందిన దాదాపు150 మందియూనియన్ లో చేరగా వారికి వై.వి.రావు,మడ్డి ఎల్లా గౌడ్,కే.స్వామి లు ఏఐటీయుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.ఇంకా ఈ సమావేశంలో సిపిఐ, ఏఐటియుసి నాయకులు మాదన మహేష్,గండి ప్రసాద్,బోగ సతీష్ బాబు,దొంత సాయన్న,గోవర్దన్, కే.కనకరాజ్,పర్లపెల్లి రామస్వామి,జి.ప్రభుదాస్, సి.హెచ్.తిరుపతి, రాయుడు శ్రీనివాస్,ఏ.సుధాకర్, ఎం.తిరుపతి,మిట్ట శంకర్,ఎస్ వెంకట్ రెడ్డి,సూర్య, నవీన్,సదా మల్లేశ్,మానాల శ్రీనివాస్,పొన్నాల వెంకటయ్య,జోసెఫ్,శ్రీధర్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

-ఆర్జీ.1 జియం శ్రీ చింతల శ్రీనివాస్.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్:**దఆర్జీ.1 జియం కార్యాలయం సమావేశ హాలు లో బుధవారం సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి అన్ని గనులు,డిపార్ట్ మెంట్స్ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశానికి ఆర్జీ.1 జియం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం గారు మాట్లడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తేది.23.12.2023 న రామగుండం ఏరియా-1లోని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు సింగరేణి దినోత్సవ వేడుకలు శాఖల వారిగా కెటాయించిన వాటిని అధికారులందరు సమన్వయం తో నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయలని తెలిపారు.జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం లో ప్రత్యేక ఆకర్షణగా బొగ్గు తీయు యంత్రాల పనిముట్ల నమూనాలను ప్రదర్శించాలని,అటవి పర్యావరణ, వైద్య సేవలు,సింగరేణి సేవా సమితి స్టాళ్లను ఏర్పాటు చేయలని ఆలాగే ఉత్తమ కార్మికులు ఎంపిక మరియు స్వయం ఉపాధి పొందుతున్న మహిళల ఎంపిక, ఉత్తమ సింగరేణి గృహాల ఎంపిక మరియు ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమములతో అంగరంగా వైభముగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జీఎం రామ్ మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ,ఏజెంట్ బానోతు సైదులు, ఏజీఎం ఈ %డ%ఎం రాం మూర్తి , డీజీఎం ఫైనాన్స్ శ్రీమతి ఎస్.ధనలక్ష్మి, డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, డీజీఎం క్వాలిటి శ్రీధర్, డీజీఎం ఏరియ వర్క్ షాప్ మదన్ మోహన్ సర్వే అధికారి ప్రభాకర్, ఎస్టేట్ మేనేజర్ బాల సుబ్రమణ్యం, పర్చేస్ అధికారి శ్రీనివాస్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, పర్సనల్ మేనేజర్ కిరణ్ కుమార్,వసంత్ కుమార్, అభిలాష్,సీనియర్ పిఓ బంగారు సారంగ పాణి పాల్గొన్నారు.

## తడి పోడీ విధానంపై అవగాహన సదస్సు..

- వ్యవసాయ రంగంలో సిసిఎక్స్ సేవలు అభినందనీయం
- వరిసాగు చేసే రైతులు సిసిఎక్స్ సేవలను వినియోగించుకోవాలి..
- సమావేశానికి భారీగా హాజరైన ఆలంఖనిపేట గ్రామ రైతులు






వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్:

వ్యవసాయ రంగంలో వస్తున్న అధునాతన పద్ధతులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలని ఆ దిశగా కృషి చేస్తున్న సిసి ఎక్స్ సేవలు అభినందనీయమని పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ వరంగల్ జిల్లా డిస్టిక్ కోఆర్డినేటర్ దేవేందర్ అన్నారు. బుధవారం ఆలంఖనిపేట రైతు వేదికలో నిర్వహించిన సిసిఎక్స్ సమావేశానికి గ్రామ సర్పంచ్ మాదాసు. అనంతలక్ష్మి, రవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరి సాగులో అధికంగా సాగు నీరు ఉండడం వల్ల మిథైన్ విష వాయువు ఉత్పత్తిఐ పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిందని, ఈ విశావాయువు ఉత్పత్తిని తగ్గించి వాతావరణ పరిరక్షించేందుకు సీసీ ఎక్స్ సంస్థ వరిసాగులో తడి పొడి పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. మరియు ఈ కార్బన్ క్రెడిట్ ద్వారా రైతులకు ఆర్థికంగా ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో పోతన ఎడ్యుకేషనల్ సొసైటీ వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, జి. దేవేందర్ క్లస్టర్ కోఆర్డినేటర్, ఆర్. రవీందర్,నెక్కొండ మండలం ఫీల్డ్ కోఆర్డినేటర్ రాజులపాటి మురళి, తదితరులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



కోహెడ/సిద్దిపేట,డిసెంబర్ 13(అక్షరం న్యూస్) హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వార కోహెడ మండల కేంద్రము లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 38 ,జిల్లా పరిషత్ హై స్కూల్లో61, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలురు ) లో80,తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ నాగ సముద్రాలలో91 ,జిల్లా పరిషత్ హై స్కూల్ బస్వాపూర్ 24లో పదవ తరగతి చదువుతున్న 294 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్ )ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లి పేరు నా ట్రస్టు ఏర్పాటు చేసి సమాజంలోని పేదలకు సేవ చేయడము, ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం అభినందనీయమని, విద్యార్థులు కూడా చక్కగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని , భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో చేరుకొని సమాజంలో మీ వంతుగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నాలుగు లక్షల రూపాయలు విలువ చేసే పరీక్ష ప్యాడ్ లను ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పంచుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వై హిమబిందు, ప్రిన్సిపాల్ కే వెంకట చలపతి,ప్రిన్సిపాల్ కే నరేందర్ రెడ్డి ,కోహెడ మరియు బస్వాపూర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎండి మహమూద్ ఆర్ పద్మయ్యలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన శుభాకాంక్షలు తెలిపిన మల్లన్న ఆలయ అధికారులు,అర్చకులు



ఓదెల/పెద్దపల్లి,డిసెంబర్ 13(అక్షరం న్యూస్) ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన చింతకుంట విజయ రమణారావును కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ అధికారులు అర్చకులు ఈ సందర్భంగా అత్యధిక మెజార్టీతో గెలవడం చాలా ఆనందంగా ఉందని రాబోయే రోజుల్లో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం కోసం కృషి చేయాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి సదయ్య మరియు ఎం కుమార్ స్వామి ప్రధాన అర్చకులు వీరభద్రయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతా.... నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది..

- నియోజకవర్గంలో ప్రజా సమస్యలు నియోజకవర్గ అభివృద్దే నాకు ముఖ్యం
- గెలుపులో క్రియాశీలక పాత్ర వహించిన మీ అందరికీ ధన్యవాదాలు.
- అసెంబ్లీలో అవకాశం వచ్చిన ప్రతిసారి మన ప్రాంత అభివృద్ధి కొరకు మాట్లాడతా
- సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరి విజయాన్ని అందించిన కార్యకర్తల సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు.
- బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిద్దాం
- నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి నిధులు రాబట్టేందుకు పోరాటం చేద్దాం
- బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 13 /అక్షరం న్యూస్ : స్థానిక శాంతినగర్ కాలనీలో రావుల పల్లి రాంప్రసాద్ స్వగృహంలో సిపిఐ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తల నాయకుల సమావేశం బిఆర్ఎస్ నాయకులు తెల్లం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజల పక్షాన పోరాడే గొంతుకగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని అసెంబ్లీలో అవకాశం వచ్చినప్పుడల్లా భద్రాచలం ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు విన్నవిస్తానని ప్రధానంగా సాగు .త్రాగునీరు. భద్రాచలం పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించి నియోజకవర్గ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడతానని అన్నారు..

గతంలో గెలిచిన శాసనసభ్యులకు నాకు ఉన్న తేడా ప్రజా క్షేత్రంలో నిరూపించుకుంటారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎన్నో ఏళ్లుగా ఎర్రజెండా కింద ఉండి నా మీద నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీలో చేరి విజయాన్ని అందించిన సిపిఐ మాజీ కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిద్దామని భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రావలసిన నిధులపై ప్రభుత్వాలకి అవకాశం దొరికినప్పుడల్లా విన్నవించుకోవాలని. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కొరకు ప్రభుత్వానికి కొన్ని రోజులు సమయం ఇచ్చి హామీల అమల కొరకు పోరాటం చేయాలని పోరాటాలు మనకు ఏమీ కొత్త కావని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రోద్బలంతో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడాలని కార్యకర్తలను కోరారు. గతంలో నేడు ఎప్పటికీ నాది ప్రజల పక్షాన పోరాటమేనని ఉద్ఘాటించారు.నా నిర్ణయానికి కట్టుబడి సిపిఐ నుండి బిఆర్ఎస్ లో చేరి డాక్టర్ తెల్లం వెంకట్రావు గెలుపు కొరకు కృషి చేసిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు..ఈ సమావేశంలో బిఆర్ఎస్ భద్రాచలం పట్టణ నాయకులు ఆకోజు సునీల్ కుమార్. బిఆర్ఎస్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నే సత్యాలు. బిఆర్ఎస్ నాయకులు నోముల రామిరెడ్డి. బత్తుల నరసింహులు. హిమాం ఖాసిం. దొడ్డిపట్ల శివప్రసాద్. విశ్వనాథ్ .బద్ది బాబి. కొంగూరి రాము. నానిపల్లి శ్రీను. అందుర్తి సతీష్. మారెడ్డి గణేష్ .కొలిపాక శివ. మురాళ్ళ డానియల్ ప్రదీప్. నాగరాజు. ఖాదర్. రామకృష్ణ. విజం నాగసాయి. నాని పల్లి ప్రమోద్. జక్కం గోపి. అర్జున్. రాము .చిన్న అర్జున్. నాగమ్మ. సీత .సుశీలమ్మ. గుంజ చెన్నకేశవ. గుంజ బాబు. గుంజా గురవయ్య. ఆలా సైదయ్య. తదితర నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నవంబర్ నెల పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 13/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల నవంబరు 20 23 నెల పెన్షన్ ఇప్పటివరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడం చేత పెన్షనర్లు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్. భద్రాద్రి కొత్త గూడెంజిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వర రావు,భద్రాచలం డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బందు వెంకటేశ్వరరావు, కే ఎస్ ఎల్ వి ప్రసాద్ లు అన్నారుఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకొని వెంటనే పెన్షన్లు విడుదల చేయాలని కోరారు. ఇకనుంచి నూతన ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీకి పెన్షన్లు ఇప్పించాలని కోరారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వానికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు.అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. కోశాధికారి డి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాలం సత్యనారాయణ ఉపాధ్యక్షులు ఎస్ రాజబాబు, సుబ్బయ్య చౌదరి,, సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి రామ్మోహనరావు, బి రాజు, చుక్కా రాంబాబు, పంపన సత్యనారాయణ, సిహెచ్ సుందరనవమని, ఏ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ముక్కోటి అధ్యయనోత్సవాలు



మత్స్యవతారంలో దర్శనమిచ్చిన రామయ్య

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 13/ అక్షరం న్యూస్ : ముక్కోటి ఏకాదశి వేడుక భద్రగిరిలో జరిగే ప్రధాన పండుగలలో ఒకటి. శ్రీరామచంద్రమూర్తితో సీత, లక్ష్మణుడు. ఈ పండుగలను పురస్కరించుకుని భక్తులు వివిధ రకాల అలంకారాలలో దర్శనమిస్తారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో సీతారామ కళ్యాణం శ్రీరామ నవమి, వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ప్రధాన పండుగలుగా చెప్పుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించే ందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా, ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు జనవరి 2 వరకుకొనసాగనున్నాయి. అంతేకాకుండా జనవరి 3 నుంచి 5 వరకు విలాసోత్సవం, జనవరి 8న ఈ అధ్యయనోత్సవాల్లో భాగంగా విశ్వరూప సేవ.. పగల్ పట్టు, రాపట్టు సేవలు. ఈ ఉత్సవాల్లో అంతర్భాగంగా నిర్వహించనున్నారు.

### మత్స్యావతారం విశిష్టత

శ్రీ మహావిష్ణువు ధరించిన అవతారాలలో మొదటి మత్స్యావతారం. దీనికి రెండు పురాణ గాథలు ఉన్నాయి. జ్ఞాననిధులైన బ్రహ్మ నుంచి అపహరించి సముద్రంలో దాగి ఉన్న సోమకాసురిని సంహరించడానికి మత్స్యావతారం ధరించి వేదాలను ఉద్ధరించారు. రెండోది నావలో ఉన్న వైవస్వత మనువును, సప్తరు ములను సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను జలప్రళయం నుంచి మత్స్యావతారంలో ఉన్న స్వామివారు రక్షిస్తారు. ఈ అవతారాన్ని పూజిస్తే కేతు గ్రహ దోషాలు తొలగిపోతాయని భక్తుల విశ్వాసం.



## ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత

**- పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి**

రాజన్న సిరిసిల్ల టౌన్/డిసెంబర్ 13 (అక్షరం న్యూస్):

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులుగా విధులు నిర్వ హించిన దండు రమేష్ మరణాంతరం మంజూరు అయిన ఈపీఎఫ్ఓ ఈడిఎల్ ఐ ఇన్సూరెన్స్ మెచ్యూరిటీ మరియు పెన్షన్ మంజూరు పత్రాలను దండు రమేష్ భార్య మరియు కూతురికి బుధవారం పురపాలక సంఘ అధ్యక్షు రాలు జిందం కళ చక్రపాణి అందించారు..ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ దండు రమేష్ సిరిసిల్ల పురపాలక సంఘ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుడిగా 12 సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తూ దురదృష్టవశాత్తు మరణించడం జరిగిందన్నారు. దీంతో పురపాలక సంఘ కార్యాలయం నుండి దండు రమేష్ కి అందించాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. అందులో భాగంగా దండు రమేష్ భార్య అయిన దండు మనెమ్మకి ఉద్యోగ అవకాశం కల్పించి దండు రమేష్ మరణాంతరం వారి కుటుంబ సభ్యులకు చెందవలసిన ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్) మరియు పెన్షన్ కోసం మా సిబ్బందితో ఈపీఎఫ్ఓ ఈడిఎల్ఐ దరఖాస్తు చేయించగా వారికి మంజూరైన ఇన్సూరెన్స్ డబ్బులు రూ.5,39,096.00 ల మంజూరు ధ్రువీ కరణ పత్రాలతో పాటు దండు రమేష్ భార్య అయిన దండు మనేవ్వకు జీవిత కాలం ప్రతి నెల 2601/- రూ లు చొప్పున మరియు తన కూతురుకి ప్రతినెల 650/- రూ లు చొప్పున మంజూరు అయిన పించన్ ధృవీకరణ పత్రాలను బుధవారం వారికి అందించడం జరిగిందని అన్నారు.. ఇట్టి ఇన్సూరెన్స్ మంజూరు పత్రాలను మరియు పెన్షన్ మంజూరు పత్రాలను ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షు రాలు జిందం కళ చక్రపాణి మరియు మునిసిపల్ కమిషనర్ మీర్జా ఫాసహత్ అలీ బేగ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, సూపర్వైజర్ ఉమర్, శేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ సీఎం కెసిఆర్ త్వరగా కోలుకోవాలి

**స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) డిసెంబర్ 13 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తాజా మాజీ సీఎం కెసిఆర్ ను బుధవారం హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో కెసిఆర్ ను స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు, కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 13/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను బాబుల్ రెడ్డి నగర్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి తిరుగు లేని వ్యక్తిగా నిలిచారు అన్ని బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో , ఎస్.వెంకటేష్, ఉప్పరి హనుమంత్, లక్ష్మన్, సందీప్, రవి ముదిరాజ్, అశోక్, శ్రీను అప్ప, ప్రసన్న, పద్మ, లలిత, శంకరమ్మ, కార్తీక్ రాయుడు, బాసరాజ్, బాలరాజ్, రామ కృష్ణ, నవీన్, మంగలి కృష్ణ, మదన్, సింహాద్రి, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ బాప్టి చర్చ్‌లో వార్షికోత్సవ వేడుకలు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 13/ అక్షరం న్యూస్ : ఖానాపూర్ బాప్టి చర్చ్ 32 వ వార్షికోత్సవ వేడుకలను సంఘ పాస్టర్లు రెవరెండ్ కె.డేవిడ్ ప్రకాష్, రెవరెండ్ మల్లెల ప్రభాకర్, సంఘ కమిటీ ప్రెసిడెంట్ రామేశ్వరం నరసింహ, వైస్ ప్రెసిడెంట్ పెద్దపులి శంకర్, సెక్రటరీ పెద్దపులి కిషన్, ట్రెజరర్ రామేశ్వరం దేవదాస్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా బాప్టిస్ట్ చర్చ్ హైదరాబాద్ నుంచి రెవరెండ్ పాస్టర్ సోలోమోన్ రాజు, ఓసిపిఎం కన్వీనర్ డేవిడ్ చిన్నప్ప హాజరై దైవ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన యేసు జనన, మరణ నాటకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.చిన్నారులునిర్వహించినసంస్కృతికనృత్యాలు, పాటలు అబురపచిచాయి.

## ఎంఎల్ఏ మదన్ మోహన్ గెలుపుతో వన దుర్గమాతకు మొక్కులు తీర్చుకున్న గ్రామస్తులు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా మదన్మోహన్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా బుధవారం మల్కాపూర్ గ్రామస్తులు ఏడుపాయల వన దుర్గ మాతకు మేకతో మొక్కు తీర్చుకున్నారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మదన్మోహన్ గెలుపొందాలని గ్రామస్తులం ఏడుపాయల వన దుర్గామాతను మొక్కు కున్నామని ఆయన గెలుపొందిన సంద ర్భంగా ఈరోజు ఎంతో సంతోషంగా మేకతో మొక్కు తీర్చుకున్నామని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరం ఎంతో కష్టపడి ఆయన కు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నామని సంతోషాన్ని వ్యక్తం చేశారు నూతన ఎమ్మెల్యే మదన్మోహన్ తమ గ్రామస్తులకు ఎల్లవేళ లా అందుబాటులో ఉండి తమవంతు స హాయ సహకారాలు అందించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆశమొ ల్ల సాయిబాబా షేర్ల మోహన్ కటికల బాలాజీ శ్రీను లింగం తదితరులు గ్రామస్తులు పా ల్గొన్నారు

## వారాంతపు సమీక్ష సమావేశం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 13/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృ ద్ధి అధికారి లక్ష్మి అధ్యక్షతన బుధవారం వారంతపు సమీక్ష సమావేశాన్ని గ్రామ పం చాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లతో నిర్వహించారు రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లపై గ్రామాలలో టాక్స్ వసూళ్లపై నర్సరీల నిర్వహణపై పలు సూచనలుజారీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రకాష్ ఏ పి ఓ వినోద్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికల అభివృద్ధికి చొరవ

- నార్సింగి మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 13/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపల్ పరిధిలో ఉన్న గౌలిదొడ్డి వివేకానంద నగర్ ఏర్పాటు చేసిన స్మశానవాటిగా ను నార్సింగి మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి పరివేక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ నార్సింగి మున్సిపాలిటీలో ఎక్కడ స్మశానవాటికలు ఉన్నా వాటిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అధునాతన పద్దతిలో ఆదునీకరించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటి ఆహ్లాకరంగా నిర్మిస్తున్నామన్నారు. బెంచీలు, స్థానాల గదులు తదితర వసతులు కల్పిస్తామన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు సైతం పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డీఈ నర్సింహా రాజు, ఏఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ శేఖర్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి తగిన బొద్ది చెప్తా ఎమ్మెల్యే కాంత రావు



మద్నూర్ / డిసెంబర్ 13(అక్షరం న్యూస్ – కామారెడ్డి )

జుక్కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే గా తోట లక్ష్మి కాంత రావు ఎన్నికల్లో విజయం సాధించి తొలి సారిగా డో%ా%గ్లీ మండలానికి వచ్చినా సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని స్వాగతం పలుకుతూ విజయాత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. బుధవారం రోజున ఎమ్మెల్యే కాంత రావు జహిరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు సురేష్ సెట్కార్ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. గుర్రపు స్వారీ మీద కాంత రావుకు ర్యాలీ నిర్వహించి మండల ఆత్మీయ సభలో పాల్గొన్నారు. సభలో ఎమ్మెల్యే కాంత రావు మండల కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి గెలుపులో భాగస్వామ్యం అందించిన ప్రతి ఒక్కరికి చేతులెత్తి నమస్కారాలు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్టం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు మంచి పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అవినీతి పరులు వారి యొక్క పాలనను ప్రజలు తరిమి కొట్టడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పాలన కొరకు అన్ని వర్గాల వారి యొక్క మద్దతు వారి యొక్క ఆశీర్వాదం తో జుక్కల్ నియోజక వర్గం తో పాటు రాష్ట్రం లో కాంగ్రెస్ పాలన కు పట్టాభిషేకం అందించడం జరిగిందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు, నియోజక వర్గం ప్రజలకు అందుబాటులో ఉండి వారి యొక్క కష్ట సుఖలలో పలుపంచుకొని సహాకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టి వహించడం జరుగుతుందని తెలిపారు. నా గెలుపు ప్రజల గెలుపు వారి యొక్క అభివృద్ధి కి నా గెలుపు అంకితం అని తెలిపారు. విద్య, వైద్యం తో పాటు గ్రామ ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు ప్రతి ఒక్కరు సైనికులుగా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు క్షేత్ర స్థాయి నుండి పార్టీకి బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. కొందరు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులు పొంది ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచే వ్యక్తులకు పార్టీ నుండి తరిమి వేయడం జరుగుతుందని సభ ముఖంగా వారిని ఎమ్మెల్యే కాంత రావు సూటిగా హెచ్చరించడం జరిగింది. కావున ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గొడుగులో ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అందరు కలిసి మెలిసి పని చేద్దాం అని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు మేము సిద్ధం అని కార్యకర్తలు తమ యొక్క అభిప్రాయాలను తెలియజేశారు. గ్రామ స్థాయిలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షేత్ర స్థాయిలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు తెలుసుకొని వారికి సహాకారాలు అందించాలని కోరారు. నియోజక వర్గం ప్రజల కొరకు కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందిస్తానని ఎమ్మెల్యే కాంత రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంత రావు, జహిరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు సురేష్ శెట్కార్, ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## మడికొండ సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో జోనల్ లెవెల్ సైన్స్ ఫెయిర్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జిల్లా/ వర్ధన్నపేట నియోజకవర్గం / అక్షరం న్యూస్ : మడికొండ సోషల్ వెల్ఫేర్ పాఠశాల లో నిర్వహించిన జోనల్ లెవెల్ %××% సైన్స్ ఫెయిర్ కు విచ్చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్. నాగరాజు ను పాఠశాల విద్యార్థులు వెల్కమ్ బ్యాండ్ లతో స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలోకి వెళ్లి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను చూస్తూ విద్యార్థులను వాటి వివరాలను అడిగి తెలుసుకుని వారికి అభినందనలు తెలియజేసి అనంతరం పాఠశాల యాజమాన్యం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్. నాగరాజు అనంతరం మాట్లాడుతూ పిల్లలు చాలా కష్టపడి చదవి ఉన్నత స్థాయి వెళ్ళి మీ తల్లిదండ్రులు మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేశాడు. సైన్స్ ఫెయిర్ లో విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ జాయింట్ సేక్రటరి శారదా రాణి, ఆర్ సి ఓ విద్య రాణి స్కూల్ ప్రిన్సిపల్ ఉమ మహేశ్వరి, డి సి ఓ లు సమ్మయ్య, బిక్షపతి, స్కూల్ సిబ్బంది తో పాటు మండల అధ్యక్షుడు తోట్ల రాజు యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్లు, లింగమూర్తి, రవీందర్, జ్యోతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మడికొండ సిఐ, తదితరులు పాల్గొన్నారు....

## "మాతా శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి"



- ప్రసవానికి ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలకు తక్షణమే వైద్య సేవలు అందించాలి
- మాతృ మరణాలపై వైద్య,ఆరోగ్య శాఖాధికారులతో సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్: డా. ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం డిసెంబర్.13 అక్షరం న్యూస్‌బీ వైద్యాధికారులు మాతా ,శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు మిని సమావేశపు హాలులో వైద్య ఆరోగ్య శాఖాధికారులతో మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఈ ఏడాది జరిగిన మాతృ మరణాల పై సమీక్ష నిర్వహించి కేసు షీట్స్ పరిశీలించారు. పర్ణశాల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట ఆరోగ్యకేంద్రాలలో జరిగిన మరణాలకు కారణాలను సంబంధింత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భం నిర్ధారణ జరిగిన నాటి నుండి ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు గర్భిణీల ఆరోగ్యం పై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. హై రిస్క్ ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. హై రిస్క్ ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదం నుండి రక్షించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సకాలంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ప్రసవానికి ఆసుపత్రికి వచ్చిన సమయాల్లో తక్షణమే వైద్య సేవలు అందించాలని , సీరియస్ అయిన తదుపరి ఇతర ఆసుపత్రులకు సిఫారసు చేస్తున్నారని దాని వల్ల ప్రమాదం పొంచిఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యసిబ్బంది నిర్లక్ష్యం వల్ల మాతృ మరణాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఇంటింటికెళ్లి ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తలు పాటించు విధంగా పర్యవేక్షణ చేయాలని ,మొదటి రెండు దశల్లో వైద్య పరీక్షలు అత్యంత ప్రధానమని క్రమం తప్పక పరీక్షలు నిర్వహించాలని , ఆరోగ్య సమస్యలున్న మహిళల పట్ల నిరంతర పర్యవేక్షణ చేయాలని, అప్పుడు మాత్రమే ప్రాణాపాయం నుండి రక్షించుకోగలమని సూచించారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న మహిళలకు క్రమం తప్పక వైద్య పరీక్షలు చేయించాలని, వారి ఆరోగ్య పరిరక్షణపై మరింత ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రులకు చేర్చేందుకు గ్రామాల్లోని ఆటోలను ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని, అత్యవసర సమయాల్లో ప్రయివేటు అంబులెన్సులు వినియోగించుకోవాలని సూచించారు. పాల్వంచ, భద్రాచలం ఏరియా ఆసుపత్రుల్లో సౌకర్యాలు కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆసుపత్రుల సమన్వయ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష ,ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, ఉప వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ సుకృత, భద్రాచలం ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రామక్రిష్ణ ,డాక్టర్ చైతన్య, డాక్టర్ సరళ, డాక్టర్ సింధు, తదితరులు పాల్గొన్నారు.

## ఫాతిమా నగర్ బిషప్ హౌస్ లో ప్రి క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

**హనుమకొండ జిల్లా / ఫాతిమా నగర్/ అక్షరం న్యూస్:**

ఫాతిమా నగర్ బిషప్ హౌస్ లో నేడు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బిషప్ ఊడుముల బాలాను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఈసీ మెంబెర్ ఈ.వి.శ్రీనివాస్ రావు సీనియర్ నాయకులు నాయిని లాక్ష్మా రెడ్డి, సంగాల ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ దుర్ఘటన పై సమగ్ర దర్యాప్తు జరిపించాలి..

- తక్షణమే ఘటనపై కేంద్ర హోంమంత్రి ప్రకటన చేయాలి..
- భద్రతా వైఫల్యం కారణంగానే ఘటన...
- ఘటనప్పుడు తాను పార్లమెంట్ లోనే ఉన్నా..
- వాస్తవాలు ప్రజలముందుంచాలి...
- దాడి ఘటన బాధాకరం... దురదృష్టకరం...
- బీజేపీ ఎంపీ నుంచే దుండగులు పాసులు పొందారు..
- దాడులు గురించి, పదే పదే పేపర్లలో వస్తున్నా కేంద్రం చర్యలు తీసుకోలేదు...
- విలేకర్లతో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,
- ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ, : పార్లమెంట్ లో బుధవారం జరిగిన ఘటనపై కేంద్ర హోంమంత్రి చేత తక్షణమే సమగ్ర ప్రకటన చేయించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం న్యూఢిల్లీలో లోక్ సభ స్పీకర్ ఓ%శీ% బిర్లా నేతృత్వంలో పార్లమెంట్ దుర్ఘటన పై చర్చించేందుకు జరిగిన ఆల్ పార్టీ మీటింగ్ లో పాల్గొన్న అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. ఘటన పై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు పార్లమెంట్ ముందు%శీ%చాలని ఆల్ పార్టీ మీటింగ్ లో స్పీకర్ ను కోరినట్లు చెప్పారు. దాడులు జరిగే అవకాశం ఉందని గత కొంతకాలంగా పేపర్లలో వార్తలు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నామని చెప్పారు. సరిగ్గా 22 ఏళ్ల కిందట ఇదే రోజు పార్లమెంట్ బయట ఉగ్ర దాడి, జరిగి, పలువురు చనిపోయారని అన్నారు. అయితే ఇప్పుడు ఏకంగా పార్లమెంట్ లోపలే ఘటన చోటు చేసుకుందని అన్నారు. విజిటింగ్ గ్యాలరీ తక్కువ ఎత్తులో ఉండడం వల్ల దుండగులు దూకి ఎంపీ ల మధ్యలోకి దూసుకొచ్చి, కలర్ స్మోక్ విడుదల చేశారని , ఆ సమయంలో తాను పార్లమెంట్ లోపలే ఉన్నానని అన్నారు. దుండగులకు బీజేపీ ఎంపీ పాసులు ఇచ్చినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని అన్నారు. ఏది ఏమైనా ఈ ఘటన జరగడం దేశ చరిత్రలో ప్రథమం అన్నారు. దీన్ని కేంద్రం ఎంతో సీరియస్ గా తీసుకొని , విచారించి, వాస్తవాలు ప్రజలముందు ఉంచాలని స్పీకర్ ను కోరామని చెప్పారు. భద్రతా పరమైన లోపాలు ఉన్నాయని, పోస్టులు కూడా చాలా ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రతా పరంగా , టెక్నాలజీ పరంగా ఎన్నో చర్యలు తీసుకోవాలని, ఎయిర్ పోర్ట్ లో మాదిరిగా బాడీ మొత్తం స్కాన్ చేసే మిషన్లను పార్లమెంట్ లో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎంపీ లు మీడియాతో అవినాభావ సంబంధాలు కలిగి ఉంటారు కనుక పార్లమెంట్ లో ప్రత్యేకించి, ఎక్కడో ఒక చోట మీడియాకు ఏర్పాట్లు చేయాలని నామ నాగేశ్వరరావు సూచించారు. ఏది ఏమైనా ఈ ఘటన చోటు చేసుకోవడం బాధాకరం, దురదృష్టకరమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# లోక్ సభ స్పీకర్‌కు రాజీనామా లేఖ అందజేసిన ఎంపీ కొత్తా ప్రభాకర్ రెడ్డి ..

**శాలువాతో స్పీకర్ ను సత్కరించిన బీఆర్ఎస్ ఎంపీలు నామ నాగేశ్వరరావు తదితరులు**





ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

న్యూఢిల్లీ /లంగాణాలోని దుబ్బాక అసెంబ్లీ నియోజ కవర్గం నుంచి బీఆర్ ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తా ప్రభాకర్ రెడ్డి బుధవారం మెదక్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో లోక్ సభ స్పీకర్ ఓ%శీ% బిర్లాను కలసి, రాజీ నామా లేఖను అందజేశారు.ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను స్పీకర్ కు వివరించారు. అనంతరం పార్టీ ఎంపీలు శాలువా, పుష్ప గుచ్ఛంతో స్పీకర్ ను మర్యాదపూర్వకంగా సత్కరించారు. స్పీకర్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు బీబీ పాటిల్, మన్నెం శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# నేడు కొత్త చాంబర్‌లోకి మంత్రి పొంగులేటి..

**ఉదయం 9గంటలకు ముహూర్తం..**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం :రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలయంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్ లోకి గురువారం ప్రవేశం చేయనున్నారు. అనంతరం ఆయా శాఖల మంత్రి గా బాధ్యతలు స్వీకరిస్తారు. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్ (రూమ్ నంబర్ 10, 11, 12)లో ఉదయం 9గంటలకు ఆసీనులు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు వచ్చి కలవొచ్చుని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# వెంటనే డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 13 (అక్షర న్యూస్)

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో బిసి సేన ఆధ్వర్యంలో డబుల్ రోడ్డు నిర్మాణం జిల్లా అధ్యక్షులు బట్టు ప్రవీణ్ టిఆర్ఎస్ పార్టీపై ఆవేదన వ్యక్తం చేశారు మంత్రి కేటీఆర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు హడావిడిగా వచ్చి కొబ్బరికాయలు కొట్టి సాంక్షన్ చేసానని చెప్పారు కానీ ప్రజల ఓట్లు దండుకోవడానికి ఒక ఎత్తుగడ వేసి ఇప్పటివరకు ఆ వర్కుటెండర్.వేయకపోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సేన నాయకులు బీసీ సేన కన్వీనర్ మరియు బిసి సేన గ్రామ శాఖ అధ్యక్షులు గ్రామ ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు

# మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

ఎన్నికల ప్రచారంలో భాగంగా 2 టౌన్ 3 టౌన్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే అండర్ బ్రిడ్జి ఆసంపూర్తిగా ఉంది దానిని వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు కోరిన ప్రజలకు ఇచ్చిన హామీ లో భాగంగా నేడు గెలిచిన వెంటనే కలెక్టర్ కి ఆదేశాలు ఇచ్చి నేడు 46 వ డివిజన్ లో పనులు ప్రారంభింప చేసిన మంత్రి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి నగర కాంగ్రెస్ పార్టీ. ఓబిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కెసిఆర్ ను మంత్రి తుమ్మల పరామర్శ...





ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

హైదరాబాద్ యశోద హాస్పిటల్‌లో తుంటి ఎముక సర్జరీ చేయించుకుని విశ్రాంతిలో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ ను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కాసేపు కేసీఆర్ తో మాట్లాడారు... అదేవిధంగా సోముజిగూడ యశోద ఆసుపత్రిలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్రోట్ ఇన్ఫెక్షన్‌తో ఆస్పత్రిలో చేరిన మంత్రి కోమటిరెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు.

# గన్నవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్





ఖమ్మం/వైరా డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసిందని అన్నారు రైతుల పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సర్పంచ్ వేమిరెడ్డి విజయలక్ష్మి, సొసైటీ డైరెక్టర్ కోటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు ఏడి బాబురావు, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# వాహనదారులకు మరింత మెరుగైన సేవలు..

**డీటీసీ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్**



కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)

వాహనదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖ అధికారులకు డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ ఆదేశించారు.బుధవారం రవాణా శాఖ కార్యాలయాలలోని హెల్ప్ డెస్క్ లను మరింత పటిష్ట పరచాలని, టి ఆప్ ఫోలియో ద్వారా జరిగే ఆన్ లైన్ సేవలపై వాహన దారులకు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లాల వారీగా , ఎం వి ఐ వారి గా సాధించిన ఆదాయ లక్ష్యాన్ని

ఈ సందర్భంగా సమీక్షించారు. కరీంనగర్ జిల్లా 90 కోట్ల 81 లక్షలు, పెద్దపల్లి జిల్లా 50 కోట్ల 50 లక్షలు, జగిత్యాల జిల్లా 37 కోట్ల 53 లక్షలు, రాజన్న సిరిసిల్లా జిల్లా 24 కోట్ల 04 లక్షలు మొత్తం ఉమ్మడి కరీంనగర్ జిల్లా 202 కోట్ల 88 లక్షలు ఆదాయాన్ని సాధించినట్లు ఈ సందర్భంగా మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు.సొంత భవనాలు లేని కార్యాలయ అధికారులు సంబంధిత కలెక్టర్ ను సంప్రదించి స్థలం పొందేలా కృషి చేయాలని సూచించారు.రహదారి భద్రత పై రాబోయే రోజుల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని సూచించారు.వాహనదారులు త్రైమాసిక పన్నులు చెల్లించాలని లేని పక్షంలో తనిఖీల్లో పట్టుబడితే భారీ జరిమానా విధించడం తో పాటు వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 4 జిల్లాల రవాణా శాఖ అధికారులు రంగా రావు, కొండల్ రావు, నాగ లక్ష్మి, వంశీధర్, గౌస్ పాషా. మసూద్ అలీ, సిరాజుర్ రహ్మాన్, అల్లె శ్రీనివాస్, ఉమా మహేశ్వర రావు, భీం సింగ్, రవి కుమార్. రంజిత్, వెంకట రమణ, కిశోర్. చంద్ర రెడ్డి, రజని దేవి మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం కు ఘన స్వాగతం పలికిన డీటీసీ మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్



కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖా మాత్యులుగా నియమితులై తొలిసారిగా బుధవారం జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం వద్ద ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖ తరఫున ఘన స్వాగతం పలికిన డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్లా జిల్లాల రవాణా శాఖా అధికారులు రంగారావు, కొండల్ రావు, నాగలక్ష్మి, వంశీధర్, గౌస్ పాషా, మసూద్ అలీ, అల్లె శ్రీనివాస్, ఉమా మహేశ్వర్ రావు, సిరాజుర్ రహ్మాన్, రవి కుమార్, భీం సింగ్, వెంకటరమణ, రంజిత్, కిశోర్ చంద్ర రెడ్డి, రజనీ దేవి, ఇతర కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నంకు ఘన స్వాగతం పలికిన ప్రజలు...





కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 13 (అక్షరం న్యూస్)

రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పొన్నం ప్రభాకర్ తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బుధవారం శనిగరం వద్దకు చేరుకున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా బయలుదేరి బెజ్జంకి ఎక్స్ రోడ్, గుండ్లపల్లి, రేణికుంట, కొత్తపల్లి, నుస్తులాపూర్, తిమ్మాపూర్, ఆర్టీవో ఆఫీస్ వద్ద ఆర్టిఏ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఎల్ఎండిలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయం ఆవరణలోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించినారు.అనంతరం అలుగునూర్ మీదుగా కరీంనగర్ చేరుకున్నారు.



## ఇటీవల మరణించిన నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఆర్థిక సహాయం..

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం : పొట్ట బత్తిని కృష్ణ (26)16వడివిజన్ అగ్రహారం కాలనీ వాస్తవ్యులు అలాగే యలమద్ది ఈశ్వరమ్మ (50) గోళ్ళపాడు గ్రామం వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ .6000 లు చొప్పున రూ.12000 అందించిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం . ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వారు ఖమ్మం నియోజకవర్గ కమిటీ , ఉద్యోగ విభాగం , విశ్రాంత ఉద్యోగ విభాగం వారు. ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పెండం జనార్ధన్ , విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్స సత్యనారాయణ , పిల్లలమర్రి కొండల రావు , ఉద్యోగ విభాగ ప్రధాన కార్యదర్శి మోత్రం మధు , యూత్ విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్ , పారుపల్లి సత్యనారాయణ , పెంటి వెంకటేశ్వర్లు , చిదిరాల బిక్షం , రుద్ర వెంకటేశ్వర్లు , కమర్తపూ నాగేశ్వరరావు , ఎర్రగుంట గురు లింగం , రుద్ర మధు తదితరులు పాల్గొన్నారు .



## యస్.బి.ఐ.టి. లో విద్యార్థుల ప్రాంగణ నియామకం..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన హైకీ కన్సల్టెన్సీ ప్రాంగణ నియామకాలలో తమ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఎంపిక అయ్యారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రసిద్ధి చెందిన హైకీ కంపెనీలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. రెండు విడతలలో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలో మొదటి విడతలో 39 మంది విద్యార్థులు ఎంపిక అవ్వగా, రెండో విడతలో 21 మంది విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించి నియామకం అయ్యారని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా" జి. ధాత్రి మాట్లాడుతూ ఆర్థిక మాంద్యం వలన ఉద్యోగాలు దొరకడం కష్టతరమైన ప్రస్తుత పరిస్థితులలో కూడా తమ కళాశాల విద్యార్థులు నియామకాలు పొందడం గర్వించ దగ్గ విషయం అన్నారు. రానున్న రోజులలో మరిన్ని కంపెనీలను తమ కళాశాలకు తీసుకొచ్చె ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా" జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరం కూడా మరిన్ని ప్రాంగణ నియామకాలు చేపడతామని తిలిపారు. ఈ కార్యక్రమంలో హైకీ సంస్థ హెచ్.ఆర్. పూజిత, ప్రతినిధులు వినయ్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, ఎకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.



## చల్లా రంగయ్యకు నివాళులర్పించిన జడ్పిటిసి దిరిశాల ప్రమీల..

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

తల్లాడ మాజీ ఎంపీపీ చల్లా రంగయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ జడ్పిటిసి దిరిశాల ప్రమీల బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రంగయ్య మృతి బాధాకరమని, ఎంపీపీగా మండలాన్ని అభివృద్ధి చేశారని ఆయన సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు, నాయకులు చల్లా నాగులు, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# రైతు లోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యచరణ చేపట్టాలి..



- **వ్యవసాయ కార్పొరేషన్లను సాంకేతికతను అందిపుచ్చుకోవాలి..**
- **14 వ్యవసాయ కార్పొరేషన్ల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

ప్రపంచంవ్యాప్తంగా వస్తున్న మార్పులను అనుగుణంగా ప్రస్తుత పోటీని తట్టుకునేలా సాంకేతికతను అందిపుచ్చుకుని అన్నదాతలకు ఉపయోగపడేలా కార్పొరేషన్లు పనిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సచివాలయంలో వ్యవసాయ అనుబంధ శాఖలపై మూడోరోజూ తుమ్మల సమీక్ష నిర్వహించారు. బుధవారం సమావేశంలో వ్యయసాయ 14 కార్పొరేషన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. టీఎస్ ఆయిల్ ఫెడ్, టీఎస్ ఆగ్రో, మార్క్ ఫెడ్, టీఎస్ డీసీ, టీఎస్ ఎస్ ఓసీఏ, ట్రైబ్స్, హాకా, తదితర కార్పొరేషన్ల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. కార్పొరేషన్లు విజయవంతంగా రైతులకు సేవలు అందించేందుకు అవసరమైన పద్ధతులను అవలంభించాలన్నారు. పంటల సాగులో ఇతర దేశాలు అనుసరిస్తున్న అత్యాధునిక విధానాలను మనం అలవరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి అత్యాధునిక పద్ధతులను అందిపుచ్చుకుని రైతులకు లబ్ధిచేకూర్చేలా పనిచేయాలని సూచించారు. కార్పొరేషన్లు కేవలం వ్యాపార దృక్పథంతోనే పనిచేయవద్దని రైతులకు ఉపయోగపడేలా విధానాలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత పద్ధతులకు స్వస్తిపలికి సరికొత్త విధానాలతో రైతులోకానికి ఉపయుక్తంగా ఉండేలా కార్యాచరణ చేపట్టేలా కార్పొరేషన్లు పనిచేయాలన్నారు.

ప్రతీ కార్పొరేషన్ సరికొత్త సాంకేతికను అందిపుచ్చుకుని సమర్థంగా పనిచేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని వాటిని సక్రమమైన పద్ధతుల్లో అమలు పరిచేలా కార్పొరేషన్లు బాధ్యతతీసుకోవాలన్నారు. ఈ దిశగా ఇప్పటి వరకు కార్పొరేషన్లు చేసిన కృషి ఏంటో పూర్తి నివేదిక సమర్పించాలని ఆయా కార్పొరేషన్ల అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశించారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విధానాలకైనా వెంటనే స్వస్తిపలకాలని సూచించారు. ప్రైవేటు కంపెనీలకు లబ్ధిచేకూర్చే యంత్రాలు, ఎరువులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించొద్దన్నారు. అన్నిరకాల కార్పొరేషన్ల అభివృద్ధికి వెంటనే ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వచ్చే ఐదేళ్ల కు అవసరమయ్యేలా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చేలా, రైతులు సంతోషంగా ఉండేవిధంగా ప్రణాళిక రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యానశాఖ భూములను వెంటనే శాఖపరంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. అన్ని కార్పొరేషన్ల ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. త్వరలోనే కార్పొరేషన్ల పనితీరుపై మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

## పార్లమెంట్ ఆవరణంలో అమరుల చిత్రపటాలకి ఎంపీ వద్దిరాజు నివాళి...



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 13 (అక్షరంన్యూస్)

పార్లమెంటుపై పాకిస్థాన్ ముష్కరులు 2001లో దాడి చేసిన దుర్ఘటనలో అసువులు బాసిన అమరవీరులకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఘనంగా నివాళులర్పించారు.పాకిస్థాన్ ఉగ్రవాదులు 2001లో ఇదే రోజున (డిసెంబర్ 13వ తేదీన)మన పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో మారణాయుధాలతో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే.ఆనాటి దాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులను స్మరించుకుంటూ పార్లమెంట్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర హాజరై వారి చిత్రపటాలకు పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్రావును ఘనంగా సత్కరించిన జెసిఐ

**శాలువా కప్పి పుష్పగుచ్ఛం సమర్పించిన కమిటీ సభ్యులు**



మంచిర్యాలబ్యూరో,డిసెంబరు13,(అక్షరం న్యూస్) : మంచిర్యాల కాంగ్రెస్ శాసనసభ్యుడు కొక్కిరాల ప్రేమ్సాగర్ రావును జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్(జెసిఐ)మంచిర్యాల ఆధ్వర్యంలో బుధవారం శాలువా కప్పి ఆయనకు ఘనంగా సన్మానించారు.ఆ క్రమంలో చూస్తే..నూతనంగా ఎన్నికైన మంచిర్యాల ఎం.ఎల్.ఏ కొక్కిరాల ప్రేమ్ సాగార్ రావును ఆ రోజు మర్యాద పూర్వకంగా కలిసి జెసిఐ కమిటీ సభ్యులు ఆయనకు శాలువ కప్పి పుష్ప గుచ్ఛం గౌరవంగా సమర్పించి ఘనంగా సత్కరించారు.ఆ కార్యక్రమంలో జే.సి.ఐ మంచిర్యాల అధ్యక్షులు జేసీ రాజు అరుముల్ల,సెక్రటరీ జేసి ఘన్ రాజు,ట్రేజరర్ జేసి వెంకటేష్,మహేష్, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు సరైన పత్రాలు ఉండాలి- మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- **అత్యవసర సమయంలో 100 డయల్ చేయాలి**
- **ఆర్కేపి ఎస్ఐ జి.రాజశేఖర్**





మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు13, (అక్షరం న్యూస్): వాహనదారులు డ్రైవింగ్ చేసే ప్రతి వాహనంకు తప్పకుండా ఆ వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు ఉండాలని రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాజీవ్ చౌక్ ప్రాంతంలో బుధవారం స్థానిక వాహనాదారులకు మంచిగా సూచనలు చేశారు.ఆ వాహనాదారులు వాళ్లయొక్క సంబంధిత వాహనాలకు సంబంధించిన సరైన పత్రములు కలిగి ఉండాలని తెలిపారు.అలాగే చిన్నపిల్లలకు వాహనములు అసలు ఇవ్వరాదని గుర్తు చేశారు.ఆ నేపథ్యంలోనే మోటార్ సైకిల్ నడుపు వాన దారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని,మద్యం సేవించి వాహనములు నడపరాదని,వేగంగా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.అంతేకాకుండా అత్యవసర సమయంలో డయల్ 100 ను ఉపయోగించుకోవాలని తద్వారా వాల్ల యొక్క సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.అదేవిధంగా ఏరియాలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తిరిగినా లేదా కనిపించిన వెంటనే పోలీసులకు తెలిపాలని ఆయన ప్రకటించారు.కాగా సెల్ నెంబర్ 8712656572 కు కాల్ చేసి చెప్పాలని ఎస్ఐ తెలిపారు.



# ఖమ్మంలో పోటీకి రేణుక రెడీ

**తనకు పోటీ ఎవవూ లేరన్న ధీమా**

ఖమ్మం,డిసెంబర్13(అక్షరం న్యూస్ :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పాటు..వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఇప్పటి నుంచే అభ్యర్థులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో ఇప్పుడు ప్రధాన నేతలు పొంగులేటి, తుమ్మల అసెంబ్లీకి ఎన్నిక కావడం, మంత్రులుగా బాధ్యతలు చేపట్టడంతో ఖమ్మం పార్లమెంట్ స్థానంపై రేణుకా చౌదరికి పోటీ లేకుండా పోయింది. అలాగే సోనియా అండదండలతో ఆమెను కాదనే వారు ఉండకపోవచ్చు. దీంతో ఆమె ఇప్పటి నుంచే తన కార్యాచరణతో రంగంలోకి దిగారు. రోజురోజుకూ ఆశావహుల సంఖ్య ఎక్కువవుతున్నా ఖమ్మంలో మాత్రం ఆమెకు పోటీలో నిలిచేవారు లేరనే అంటున్నారు. ఈ టికెట్‌పై ఇప్పటికే కొంత మంది మాజీ ప్రజా ప్రతినిధులు గురిపెట్టగా.. ఇటీవల మారిన రాజకీయ పరిణామాలతో మరికొందరు లిస్ట్ లో చేరారు. ఎలక్షన్లకు ఇంకా ఉన్నప్పటికీ అప్పుడే ప్రయత్నాలు



ముమ్మరం చేశారు. ఖమ్మం పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తాజాగా కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలుపొందారు.

ఏడు సెగ్మెంట్లలో కలిపి బీఆర్‌ఎస్‌కు వచ్చిన ఓట్ల కంటే కాంగ్రెస్ కు రెండున్నర లక్షల ఓట్లు ఎక్కువగా పోలయ్యాయి. దీంతో కాంగ్రెస్‌టికెట్ కోసం భారీ డిమాండ్ ఏర్పడింది. టికెట్ కోసం మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరి ప్రధాన పోటీదారుగా ఉన్నారు. ఆమె 1999, 2004 ఎన్నికల్లో ఖమ్మం నుంచి కాంగ్రెస్ తరఫున ఎంపీగా గెలిచి కేంద్రమంత్రిగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు చేతిలో ఓడిపోగా, 2014 ఎన్నికల్లో పొత్తులో భాగంగా సీపీఐకి సీటు కేటాయించడంతో కాంగ్రెస్ పోటీలో లేదు. 2019లో కాంగ్రెస్ తరఫున రేణుకా చౌదరి పోటీ చేయగా ఓటమిపాలయ్యారు. ఈసారి కూడా తనకే టికెట్ ఇవ్వాలని ఆమె కోరుతున్నారు.

# పార్లమెంటులో ఇద్దరు ఆగంతకుల కలకలం

- పబ్లిక్ గ్యాలరీనుంచి దూసుకు వచ్చిన దుండగులు
- టియర్ గ్యాస్ వదడంతో అప్రమత్తమైన సిబ్బంది
- పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగింత
- ఘటనతో పరుగులు తీసిన ఎంపిలు..లోక్‌సభ వాయిదా
- ఘటనపై విచారణకు ఆదేశించిన స్పీకర్ ఓంబిర్లా



న్యూఢిల్లీ,డిసెంబర్13(అక్షరం న్యూస్ :

పార్లమెంటులో భద్రతావైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడింది. బుధవారం లోక్ సభ జరుగుతున్న సమయంలో పబ్లిక్ గ్యాలరీనుంచి ఇద్దరు యువకులు అకస్మాత్తుగా సభలోకి దూకారు. నల్లచట్టాలను రద్దుచేయాలి అంటూ వారు నినాదాలు చేస్తుండగా, కొందరు ఎంపీలు వారిని పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. దీంతో సభ వాయిదాపడింది. 2001లో పార్లమెంటుపై ఇదే రోజున దాడి జరిగింది. తిరిగి అదే రోజున ఈ సంఘటన చోటు చేసుకోవడం కలవరం రేకెత్తిస్తోంది.

లోక్ సభలో టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్యాలరీ నుంచి ఇద్దరు అగంతకులు లోక్‌సభలోకి దూకి టియర్ గ్యాస్‌ను వదిలారు. రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు. దీంతో వెంటనే ప్యానల్ స్పీకర్ సభను వాయిదా వేశారు. ఎంపీలు భయంతో బయటకు పరుగులు తీశారు. కొత్త పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం కనిపిస్తోంది. స్పీకర్ వైపు ఓ ఆగంతకుడు పరిగెత్తాడు. కాగా 2001లో ఇదే రోజు పార్లమెంట్‌పై ఉగ్రవాదుల దాడి చేశారు. 22 ఏళ్ల తర్వాత పార్లమెంట్‌పై మరోసారి దాడి జరిగింది. కొత్త పార్లమెంట్ లోక్‌సభలో బుధవారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. అయితే ఆ ఇద్దరిని సెక్యూరిటీ సిబ్బంది పట్టుకున్నారని, వారిని విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయని ఎంపీలు తెలిపారు. ఈ సంఘటనపై పార్లమెంటు సభ్యుడు కార్తీ చిదంబరం మాట్లాడుతూ అకస్మాత్తుగా ఇద్దరు యువకులు విజిటర్స్ గ్యాలరీలోంచి సభలోకి దూకారు. వారి చేతిలో ఉన్న పొగడబ్బాలలోంచి పసుపు రంగులో పొగ వెలువడుతోంది. వారిలో ఒకడు స్పీకర్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించాడు. ఇది పార్లమెంటులో భద్రతావైఫల్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో ఆగంతకులు చొర్చుకురావడంపై ఎంపీ రఘురామ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలాంటి ఘటన జరిగిందన్నారు. దీని వెనుక ఎవరున్నారు అనేది తేలుతుందని అన్నారు. లోక్ సభలో జరిగిన ఘటనపై స్పందించిన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) ఎంపి డింపుల్ యాదవ్ ట్వీట్ చేశారు. ఇది లోక్‌సభలో భద్రతా ఉల్లంఘన అని.. ఇక్కడికి వచ్చే వారందరూ – అది సందర్శకులు లేదా రిపోర్టర్‌లు.. వారు ట్యాగ్‌లను కలిగి ఉండరు. కాబట్టి ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టాలని నేను భావిస్తున్నాను. ఇది పూర్తి భద్రతా లోపం అని నేను భావిస్తున్నాను. లోక్‌సభ లోపల ఏదైనా జరిగి ఉండవచ్చని అంటూ డింపుల్ యాదవ్ ట్వీట్ చేశారు. పార్లమెంట్‌లో బుధవారం మధ్యాహ్నం 1.02 గంటలకు జీరో అవర్‌లో ఇద్దరు వ్యక్తులు గుర్తు తెలియని పసుపు రంగు పొగను వెదజల్లుతూ సందర్శకుల గ్యాలరీ నుంచి దూకి లోక్‌సభ ఛాంబర్‌లోకి పరుగెత్తడంతో భద్రతా ఉల్లంఘన జరిగింది. ఈ ఘటనపై విచారణ జరిపించే బాధ్యత తనదని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. నిందితులు వదిలిన గ్యాస్ ఏమిటి అనేదానిపై విచారణ చేస్తున్నామన్నారు. ఎంపిల ఆందోళనను పరిగణలోకి తీసుకున్నామని స్పీకర్ తెలిపారు. ఈ ఘటనపై ఇప్పటికే విచారణకు ఆదేశించామని ఆయన వెల్లడించారు. తగిన చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించామన్నారు. విచారణ తర్వాత అన్ని విషయాలు బయటకొస్తామని పేర్కొన్నారు. నిందితుల్లో ఒకరు

అమోల్ షిండే కాగా, మరొక మహిళ పేరు నీలమ్ కౌర్ గా గుర్తించారు. నియంతృత్వం ఇక చెల్లరు అంటూ నిందితులు మీడియా ముందు నినాదాలు చేశారు.

# స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్

- మద్దతు పలికిన విపక్ష బిఆర్ఎస్
- నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం, డిప్యూటి సిఎం
- కెటిఆర్ సహా పలువురు మంత్రుల రాక



హైదరాబాద్,డిసెంబర్13అక్షరం న్యూస్ :

తెలంగాణ శాసనసభ స్పీకర్ పదవికి వికారాబాద్ ఎంఎల్ఎ గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. శాసనసభ కార్యదర్శికి ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి మల్లు,పలవురు కాంగ్రెస్ మంత్రులు,ఎంఎల్ఎలు, బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, మాజీ మంత్రి కెటిఆర్ తదితరలున్నారు. ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదిస్తూ కెటిఆర్ నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయానికి వెళ్లి మాజీ మంత్రి కేటీఆర్‌తో భేటీ అయ్యారు. అనంతరం స్పీకర్ నామినేషన్ కార్యక్రమానికి కేటీఆర్‌ను శ్రీధర్ బాబు ఆహ్వానించారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి వెళ్లి స్పీకర్ నామినేషన్ పత్రాలపై కేటీఆర్ సంతకం చేశారు. మరోవైపు శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరఫున స్పీకర్ అభ్యర్థిగా మాజీ మంత్రి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. స్పీకర్ పదవికి గడ్డం ప్రసాద్ నామినేషన్ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. కొత్తగా కొలువుదీరనున్న శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరఫున స్పీకర్ అభ్యర్థిగా మాజీ మంత్రి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. సహజంగా అధికార పార్టీ స్పీకర్ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికవుతుంటారు. గడ్డం ప్రసాద్ స్పీకర్‌గా నియమితులైతే తెలంగాణ రాష్ట్రానికి తొలి దళిత స్పీకర్ కానున్నారు. ప్రస్తుత శాసన సభలో అత్యధిక మంది సభ్యులు అగ్రకులాలకు చెందిన వారేనన్న సంగతి తెలిసిందే. సభలో వారికి మాట్లాడే అవకాశం ఇచ్చే, వారిని నియంత్రించే అధికారాలు కలిగిన స్పీకర్ పదవిని దళిత నేతకు ఇస్తున్నామన్న భావనను ప్రజల్లోకి పంపేందుకే కాంగ్రెస్ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకుందని పార్టీ నేతలు చెబుతున్నారు.

## పార్లమెంట్‌పై దాడికి 22 ఏళ్లు

- అమరుల త్ఆయగం మరువలేనిది
- రాష్ట్రపతి, ప్రధాని మోడీ నివాళి

న్యూఢిల్లీ,డిసెంబర్13 అక్షరం న్యూస్ :

2001లో జరిగిన పార్లమెంట్ పై జరిగిన దాడిలో అమరులైన వీర భద్రతా సిబ్బందిని స్మరించుకోవడం ఈ రోజు ప్రత్యేకత. వారికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ.. దేశభక్తిని చాటుకోవడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ ప్రత్యేకమైన రోజును పురస్కరించుకుని ప్రధాని మోదీ ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఆపదను ఎదుర్కొన్న వారి ధైర్యం, త్యాగం మన దేశం స్మృతి చిహ్నాల్లో ఎప్పటికీ నిలిచిపోతుందని రాసుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఇతర నేతలు పార్లమెంటుకు హాజరై వీర జవాన్లకు నివాళులర్పించారు. పార్లమెంట్ దాడి జరిగి నేటికి 22 ఏళ్లు. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా, జైషే మహ్మద్ సంస్థల ఉగ్రవాదులు డిసెంబర్ 13, 2001న పార్లమెంట్ కాంప్లెక్స్‌పై దాడి చేసి తొమ్మిది మందిని చంపారు. ఈ దాడిలో మొత్తం ఐదుగురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. 2001లో పార్లమెంట్‌పై జరిగిన ఉగ్రదాడిలో తమ ప్రాణాలను అర్పించిన ధైర్యవంతులైన భద్రతా సిబ్బందికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అధ్యక్షుడు ద్రౌపది ముర్ము అన్నారు మరియు ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టే ప్రతిజ్ఞను అందరూ పునరుద్ఘాటించాలని కోరారు. 22 ఏళ్ల క్రితం ఇదే రోజున, దేశంలోని అగ్రశ్రేణి రాజకీయ నాయకత్వాన్ని నిర్మూలించి, మన ప్రజాస్వామ్య దేవాలయాన్ని దెబ్బతీయాలని ఉగ్రవాదులు వేసిన నీచమైన పథకాన్ని, మాతృభూమి కోసం తమ ప్రాణాలను అర్పించిన తొమ్మిది మందితో సహా వీర భద్రతా సిబ్బంది భగ్నం చేశారు. ,' ముర్ము ఒక పోస్ట్‌లో తెలిపారు. దేశం ఎప్పటికీ వారి రుణంలో ఉంటుందని ఆమె అన్నారు. 'ప్రతిచోటా మానవాళికి ముప్పుగా ఉన్న ఉగ్రవాదాన్ని అన్ని రూపాలు మరియు వ్యక్తీకరణలలో – తుడిచిపెట్టడానికి మా ప్రతిజ్ఞను మేము ఈ రోజు పునరుద్ఘాటిస్తున్నందున వారి త్యాగం వృథా కాదు' అని రాష్ట్రపతి అన్నారు.

## నగర పోలీస్ కమిషన్‌గా కొత్తకోట బాధ్యతలు

- డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటాం
- క్విక్ రెస్పాన్‌గా పనిచేస్తామని కమిషనర్ హామీ



హైదరాబాద్,డిసెంబర్13 అక్షరం న్యూస్ :

నగర పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ లో సీపీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..డ్రగ్స్ ను వినియోగించినా.. ప్రోత్సహించి నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పబ్స్, బార్ల దగ్గర డ్రగ్స్ విక్రయించే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశాంచారని సీపీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.. చట్టాలను గౌరవించే వారితో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉంటుందన్నారు. సినీరంగంలో డ్రగ్స్ వినియోగం ఎక్కువగా ఉందని.. డ్రగ్స్ నివారణకు పబ్స్, ఫాంహౌజ్ ఓనర్లు సహకరించాలని.. ఎలాంటి డ్రగ్స్ వినియోగించకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత శ్రీనివాస్‌రెడ్డికి ప్రాధాన్యత గల పోస్టింగ్ మొదటి సారి వచ్చింది. గతంలో గ్రే హౌండ్స్, అక్టోఫస్‌లో ఆయన పనిచేశారు. నూతన సీపీ కొత్త కోట శ్రీనివాస్ రెడ్డికి ముక్కుసూటి అధికారిగా పేరు ఉంది. తన శక్తి సామర్థ్యాలు గుర్తించి సీపీగా బాధ్యతలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పుడు హైదరాబాద్ మహా నగరంలో డ్రగ్స్, జూదంను నిర్మూలిస్తామన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మీడియా ఉంటుందని తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని మీడియా ద్వారా తెలియజేయాలని కోరుతున్నానన్నారు. మెట్రో పాలిటీన్ సిటిలో మూడు అంశాలపై అలెర్ట్ ఉండాలన్నారు. సంఘటన జరిగినప్పుడు పోలీస్ క్విక్ రెస్పాన్స్ అనేది చాలా ప్రధానమని చెప్పుకొచ్చారు. మహిళల వేధింపులు, ర్యాగింగ్‌లపై షీ టీమ్స్ ద్వారా మరింత పని తీరును మెరుగు పరుస్తామన్నారు. తెలంగాణా స్టేట్‌తో పాటు హైదరాబాద్‌ను డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చి దిద్దాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చారన్నారు. హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనర్లతో కూడా సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. డ్రగ్స్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాడమే తమ లక్ష్యమన్నారు. గతంలో డ్రగ్స్ ముఠాలపై ఉక్కుపాదం మోపారన్నారు. హైదరాబాద్, తెలంగాణాను డ్రగ్స్ ముఠాలు వదిలి వెళ్ళాలని.. లేకపోతే ఉక్కుపాదం మోపుతామని డ్రగ్స్ ముఠాను హెచ్చరించారు. సినీ ఇండస్ట్రీలో కూడా డ్రగ్స్ సేవిస్తున్నట్లు గుర్తించామన్నారు. మారకపోతే సినీ ఇండస్ట్రీలో ఉన్న వారిపై కూడా ఉక్కుపాదం మోపుతామన్నారు. సినీ పెద్దలతో త్వరలో మీటింగ్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

## బాబు అరెస్ట్‌తోనే వైసిపి పతనం ప్రారంభం

- ఎన్నికల్లో జగన్‌కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధం
- టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి

నెల్లూరు,అక్టోబర్13 అక్షరం న్యూస్ :

చంద్రబాబు అరెస్టుతోనే రాష్ట్రంలో వైసిపి పతనం ప్రారంభమైందని పార్టీ సీనియర్ నేత మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. టిడిపి, జనసేనలను ఎలా అరెస్ట్ చేయాలన్న ఆలోచన తప్ప రాష్ట్ర అభివృద్ధిని జగన్ విస్మరించారని మండిపడ్డారు. మరోసారి జగన్‌రెడ్డిని గెలిపిస్తే సామాన్య, పేద ప్రజల బతుకులు పూర్తిగా అధోగతిపాలు అవుతాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన విధానాన్ని, వరుసగా టిడిపి నేతలపై కేసులను ప్రజలలోకి తీసుకువెళ్లాలని టిడిపి శ్రేణులకు సూచించారు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ రంగంలో ఎలాంటి అవినీతి, మచ్చలేని చంద్రబాబును అక్రమంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఇరికించి జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. పైపెచ్చు చంద్రబాబు అరెస్టు అయిన విషయం జగన్‌రెడ్డికి తెలియదని బుకాయించడం ఆయన నిస్సిగ్గు రాజకీయానికి పరాకాష్ట అని అన్నారు. కొరివితో తల గోక్కున్నట్లుగా చంద్రబాబుతో పెట్టుకున్న జగన్‌రెడ్డిని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి గల్లంతే అన్నారు. ఓటమి బయంతోనే పలు మార్పులకు దిగుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి అభివృద్ధిని గాలికొదిలేసి అరాచకరం, రౌడీయిజం, గుండాయిజం పాలనతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. అంతటితో ఆగకుండా పేదల ఆస్తులు, స్థలాలను సైతం వదలకుండా అక్రమించుకోవడమే వైసిపి నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. వీరి దురాగతాలకు పోలీసులు, అధికారులు కూడా తానా అంటే తందానా అంటూ భజన చేయడం దారుణమన్నారు. సామాన్య, పేద ప్రజలకు అండదండా తెలుగుదేశం పార్టీ అనే సంగతి ప్రజలు గుర్తెరగాలన్నారు. దుర్మార్గపు వైసీపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు అనూహ్య స్పందన వస్తోందని అన్నారు. చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి ఆనందం పొందుతున్న సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుట్రపూరిత పాలనను ప్రజలు అర్థం చేసుకుని వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు ఎదురు చూస్తున్నారన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609